ప్రియమైన విద్యార్థులారా !
మే నెలలో ఎంట్రెన్సు (మెడికల్ & ఇంజనీరింగ్) పరీక్షకు మా వద్ద శిక్షణ ప్రారంభించబడును. వెంటనే ఒక కార్డు వ్రాసి మీ సీటు రిజర్వు చేసుకోండి.
బాలికలకు మాత్రమే హాస్టల్ వసతి గలదు.
రవి కళాశాల - బాడీపేటు, గుంటూరు-2
సి. వి. యస్. ధన్, ఎం. ఏ.
ఫోన్: 20917 డైరెక్టర్.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
27—3—1980
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 351
పుటలు : 6
వెల : 30 పైసలు

కొత్త పార్టీ ఏర్పాటుకు జనసంఘ్‌వర్గం యోచన

న్యూ ఢిల్లీ, మార్చి 26 : జనతా పార్టీలో వివాదాస్పద విషయంగా పరిణమించిన ద్వంద్వ సభ్యత్వ విషయాన్ని చర్చించేందుకు ఏప్రిల్ 5, 6, తేదీలలో పూర్వ జనసంఘ్ వర్గం తమనుండి తగు సంఖ్యలో సదస్సు నిర్వహిస్తుంది.

జనతా పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోరు తీసుకున్న నిర్ణయం ద్వారా దల్ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేంద్ర ఏర్పడిన పరిస్థితిని ఎలా తొలగించాలన్న సింగ్ తెలిపారనీ, విషయాన్ని ఈ సదస్సు నిర్ణయిస్తుందనీ తాజా రాజకీయ పరిస్థితి గురించి చర్చించా సీనియర్ జనసంఘ్ నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వాని చెప్పారు.

ఆర్. ఎస్. ఎస్. తైనందిన కార్యకలాపాలలో సంబంధం పెట్టుకోవద్దని జనతా కేంద్ర పార్లమెంటరీ బోరు తమపార్టీ వారిని కోరింది. ఏప్రిల్ 3, 4, తేదీలలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశంలో బోరు ఈ నిర్ణయాన్ని ఆమోదిస్తుందా లేదా అన్నది తెలుస్తుంది.

ద్వంద్వ సభ్యత్వం సమస్యపై పార్లమెంటరీ బోర్డు నిర్ణయాన్ని జాతీయ కార్యవర్గం ధృవపరచే పక్షంలో కొత్త పార్టీని ఏర్పాటు చేయాలని, తాజాపరిస్థితిని గురించి మంగళవారం రాత్రి చర్చించిన జనసంఘం నాయకులు పలువురు అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది.

జన సంఘాన్ని పునరుద్ధరించే ప్రతిపాదనను, తమదే అసలైన జనతా పార్టీ అని ప్రతిపాదించే ప్రతిపాదనను వారు వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. జనసంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కావద్దని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామకృష్ణ హెగ్డే పార్టీ సభ్యులను కోరారు. ఇదంతా చూస్తుంటే జనతాపార్టీ విచ్ఛిన్న మార్గంలకి అడుగు పెట్టినట్లు కనిపిస్తోంది.

ఇది ఇలా వుండగా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్, లోక్ సభలో తమ పార్టీ అందరిని మించి జాతీయ సమైక్యత పట్ల ఆసక్తి ఉన్నదని శ్రీమతిగాంధి ప్రకటించారు. అస్సాంలో జరుగుతున్న ఆందోళనకు తమ పార్టీ ఏటి సంబంధం లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని యువజన కాంగ్రెస్ (ఐ) ప్రజలు బెంగాలీల ఆందోళనను మాత్రమే ప్రతిబింబిస్తున్నారని అంతకు మించి ఏమీ కాదని ఆమె చెప్పారు.

అస్సాం అర్థికు దిగ్బంధం ఢిల్లీనుండి నిర్వహింప బడిందనే ఆలోచనను ఆమె ఖండించారు. తామెప్పుడూ ఆందుకు ప్రోత్సాహం ఇవ్వలేదని, పైపెచ్చు తాము దానిని వ్యతిరేకించామని తెల్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి స్వయంగా న్యాయపైన కోర్కెను విధించడానికో ఈ ఆందోళన జరుగుతున్నట్లు చెప్పారని ఆమె తెలియజేశారు.

ఆర్. ఎస్. ఎస్. అస్సాంలో అల్లర్లనురెచ్చగొడుతున్నదని శ్రీమతి గాంధి తెల్పారు. అక్కడ ఆందోళన నడిపిస్తున్నవారు ఆర్. ఎస్. ఎస్. వారేనని అస్సాంలోని కాంగ్రెస్ (ఐ) సభ్యులను ఆర్. ఎస్. ఎస్. బెదిరిస్తున్నదని చెప్పారు.

అస్సాం విద్యార్థి నాయకులలో పెక్కు మంది పరిష్కారానికి సుముఖంగానే ఉన్నారని, కాని కొన్ని శక్తులు ఈ విషయంలో వారిని పరిష్కారానికి ఒప్పుకో వద్దని, సలహా ఇస్తున్నారని ఆమె తెల్పారు.

నక్సీన్ బానూకు అమెరికాలో చికిత్స: 7 వ తేదీన ప్రయాణం

హైదరాబాదు, మార్చి 26: ఏగరంలోని సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో శస్త్ర వైద్యుల ఆశ్రద్ధ వల్ల చూపు కోల్పోయిన మాజీడేంద్ల నక్సీనుబానును చికిత్సకు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ అమెరికా పంపుతున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ మదనమోహన్ తెలిపారు. నక్సీన్‌బానుకు తోడుగా ఆమె తల్లికూడా అమెరికా వెళ్ళడానికి ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని ఆయన చెప్పారు.

ప్రయాణానికి కావలసిన పత్రాలు సిద్ధం కాగానే నక్సీన్‌ను పంపుతామని శ్రీ మదన్ మోహన్ అన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రు. 10 వేలు నక్సీన్‌కు యివ్వాలని కూడా సిఫార్సు చేసినట్లు ఆయన చెప్పారు.

ఢిల్లీలో గఫార్ ఖాన్‌కు ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 26: అస్వస్థులుగావున్న సరిహద్దు గాంధి శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ చికిత్సకు నిమిత్తం కాబూల్‌నుండి నేడిక దేశానికి వచ్చారు.

90 ఏండ్ల పఠాన్ నాయకుడు ఢిల్లీ వివేకానంద ఆశ్రమంలో దిగగానే ఆయనకు సాదరపూర్వకమైన, హృదయ పూర్వకమైన స్వాగతం లభించింది. దేశీయాంగమంత్రి శ్రీ జాయిల్ సింగ్ సమాచార మంత్రి శ్రీ సాథే, పలువురు అభిమానులు ఆయనకు పూలమాలలు వేశారు.

బాద్‌షాఖాన్ నడవలేకపోయారు. మంత్రులిరువురు ఆయనకు సహాయంగా విలబడి విమానంనుండి క్రిందికు తీసుకొని వచ్చినవెళ్ళారు. విమానంవద్దనుండి ఆయనను చక్రాల కుర్చీలో కారు వద్దకు తీసుకు వెళ్లారు. విమానాశ్రయానికి వచ్చిన జనం బాద్‌షాఖాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

తరువాత శ్రీ జాయిల్‌సింగ్ కారులో శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను అఖిలభారత వైద్య సేవలసంస్థ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. హాస్పిటల్లో శ్రీ గఫార్ ఖాన్‌ను ప్రధాని శ్రీమతిగాంధి కలుసుకొని పరామర్శ చేశారు.

దేశోద్ధారకుని 42 వ వర్ధంతి నేడు

శాసన సభల రద్దుకు లోక్ సభ ఆమోద ముద్ర

న్యూ ఢిల్లీ, మార్చి 26 తొమ్మిది శాసన సభలను రద్దు చేస్తూ రాష్ట్రపతి ఫిబ్రవరి 17న జారీ చేసిన ఉత్తర్వును లోక్‌సభ ఆమోదించింది.

అంతకు ముందు దేశీయాంగ మంత్రి శ్రీ జాయిల్‌సింగ్ మాట్లాడుతూ, జనతా లోక్‌దల్, సభలు తమను తాము విమర్శించుకుండా శాసన సభల రద్దును సమర్థించారని అన్నారు.

అప్పటి జనతా ప్రభుత్వపు దేశీయాంగ మంత్రి శ్రీ చరన్‌సింగ్ తొమ్మిది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖను శ్రీ జాయిల్ సింగ్ సభవారికి చదివి వినిపించారు. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు పూర్తిగా గెలిచిన తరువాత శాసన సభలను రద్దు చేసే హక్కు, నైతికంగాను, చట్టపరంగాను, కేంద్రానికి లభించిందని, శాసనసభలను రద్దు చేసే అవకాశం వుండటమే కాక అలా చేయడం అవసరం, విధియకం అని ఆలేఖలో శ్రీ చరన్ సింగ్ పేర్కొన్నారు. శాసన సభలు ప్రజాభిప్రాయాన్ని మన్నించి కొల్పోవడమే అందుకు కారణమన్నారు.

రాజాంగ నిపుణులైన నాయవాదులను సంప్రదించిన పిమ్మటే తాము శాసన సభల రద్దు విషయానికి సమర్థించి శ్రీ చరన్ సింగ్ చెప్పారని, నాయవాదులను సంప్రదించాల్సిన పని ఇపుడు తమకు లేకుండా చేసినందుకు శ్రీ చరన్‌సింగ్‌కు కృతజ్ఞులమని శ్రీ జాయిల్ సింగ్ అన్నారు.

శాసన సభలను రద్దు చేస్తూ అప్పటి తీసే నాయ శాఖమంత్రి శ్రీ శాంతిభూషణ్ రాజ సభలో చేసిన ప్రసంగాన్ని కూడా శ్రీ జాయిల్ సింగ్ ప్రస్తావించారు.

బిల్లుపై శాసన సభ రద్దుకు సంబంధించిన తీర్మానంపై వోటింగ్ జరుగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. తీర్మానం 271—67 వోట్ల తేడాతో ఆమోదించ బడింది. ఆరుగురు వోటింగులో పాల్గొనలేదు. మిగిలిన 8 శాసనసభల రద్దుకు సంబంధించిన తీర్మానాలు నోటి మాటగా ఆమోదింపబడినాయి.

దేశీయాంగ మంత్రి తమ ప్రసంగంలో జనతా, లోక్‌దల్ ప్రభుత్వాలు రద్దుచేయబడ్డాయి కాబటి ఆ పార్టీ సభ్యులకు కలిగిన అసంతృప్తిని తాము అర్థం చేసుకోగలమన్నారు. అయితే అభివృద్ధి పథకాలని చెప్పుకునే సి. పి. ఐ., సి. పి. ఎం., తదితర పార్టీలు ఎందుకు అసంతృప్తి చెందాలో అర్థం కావడం లేదన్నారు. శాసనసభలను రద్దు చేయడం ఏక పార్టీ పాలనకు దారి తీసే ఎర అయితే కమూనిస్టులకు కోపం ఎందుకు రావాలి. కమూనిస్టు దేశాలలోవున్నది ఏక పక్ష పాలనేకదా అని శ్రీ జాయిల్ సింగ్ ప్రశ్నించారు. సి. పి. ఐ. ఒకప్పుడు తమ స్నేహ పక్షమని వారు విమర్శిస్తే, 20 అంశాల కార్యక్రమాన్ని బలపరచారని, వారు తిరిగి తన మిత్రులు ఎందుకు కాకూడదు ఎవరు చెప్పగలరనిఆయనఅన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఎవరైనా ఖూనీచేసి వుంటే, 1977 ఎన్నికల తరువాత అనిచేసింది జనతా ప్రభుత్వమేనని ఆయన అన్నారు.

చిక్ మగుళూరులో గెలిచిన శ్రీమతి గాంధీని సభనుండి బహిష్కరించడమే గాక, జైలులో పెట్టిన శ్రీ జాయిల్ సింగ్ గుర్తు చేశారు. ధరల పెరుగుదల, శాంతి భద్రతలు క్షీణించడం, అస్సాంలో ఉద్రిక్త పరిస్థితి, జనతా పాలనవల్ల సంక్రమించినవే నన్నారు

అంతకుముందు చర్చలకి జోక్యం కలిగించుకున్న కమూనిస్టేతరులుగా మంత్రి శ్రీ సి. ఎం. స్టీఫెన్ శాసన సభలను రద్దు చేయడం రాజ్యాంగ విహితమని రాజకీయ అవస్యకత అని అన్నారు ప్రతిపక్ష అధికారి నియంతృత్వం, నియంతృత్వం అంటూ అదే పనిగా ఆక్రోశించారని, ఆ ఆక్రోశాన్ని విన్న పెదలు ఇందిరా కాంగ్రెసుకు ఓటు కూతంగా తీర్పు ఇచ్చారని నియంతృత్వ వాదాన్ని త్రోసి పుచ్చారని ఆయన అన్నారు. వివిధ కార క్రమాలను విధానాలను అమలు జరుపడానికి తమపార్టీ అధికారాన్నివాంఛిస్తున్నదని, ప్రజాస్వామ్య దేశంలకి నియంతృత్వాన్ని గురించి మాట్లాడటం అసంబద్ధమని ఆయన అన్నారు. తమపార్టీ అధికారం కోసం అర్రులు చాస్తున్నదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలలో అర్థం లేదన్నారు.

శ్రీ అతల్ బిహారీ వాజపేయి మాట్లాడ్తూ రాష్ట్ర శాసన సభలను రద్దు చేయడంలో జనతాపార్టీ అడుగులవాటాల్లో నడుస్తున్నామని చెప్పుకుంటున్న ఇందిరా కాంగ్రెసు రెండుసార్లు సంవత్సరాలలో తిరిగి అధికారంలోకి రావడానికి జనతా పార్టీకి సహాయ పడగలదా అని ప్రశ్నించారు. కర్నాటక, హరియాణాలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి గలిగిన ఇందిరా కాంగ్రెసు మిగిలిన రాష్ట్రాలలకి అవసరేచేయ లేకపోయిందని, అందువల్లనే శాసన సభలను రద్దు చేసిందని ఆయన అన్నారు. 1977 పరిస్థితికి ఇప్పటికీ పరిస్థితికి పోలిక లేదన్నారు.

రాష్ట్రపతి అభినందన తీర్మానంపై రాజ సభలో ప్రతిపక్షాలు సహకరించలేదన్న ఆరోపణను ఆయన తిరస్కరించారు. హైదరాబాద్‌లోకి మతకల్లోలాలు జరిగినా, దీర్ఘకాలంగా కర్ఫ్యూలు విధించ బడినా, ఆంధ్రప్రదేశ్‌లోని ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వాన్ని జనతా పార్టీ ప్రభుత్వం బర్తరఫ్ చేయలేదని ఆయనగుర్తు చేశారు.

శ్రీ సంజయ్ గాంధి మాట్లాడుతూ జనతా పార్టీ ప్రభుత్వం శాసన సభలను రద్దు చేసేటపుడు తమపార్టీ ఆందోళన జేయ దేనా సుప్రీంకోర్టు తీర్పుకు తలొగ్గిందని, ఇపుడు అదేపని చేసిందన్నారు. లెజిస్లేచర్లకు వెంకకు పిలిపించే పాలు ప్రజలకు వుండాలని మొదటి పిలిగా చెప్పింది శ్రీ జయప్రకాష్ నారాయణ్ అని, రాజాంగంలో ఇలాంటి అవకాశం లేకపోవడంవల్ల ఇందిరా కాంగ్రెసు ఇపుడు శాసన సభలను రద్దు చేసిందని, ఆయన అన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఎడముగం, పెడ మొగంగావుంటే పని జరుగక ప్రజలు ఇబ్బంది పడుతారని అందువల్ల పని చేసే ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం ప్రజల కివ్వడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మమనిఆయన అన్నారు.

లోక్‌దల్ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వపు అభివృద్ధియ విధానాలను కాంగ్రెసేతర ప్రభుత్వాలు అనుసరించనివి అవడం అర్థ రహితమన్నారు. శాసనసభల రద్దు పూర్తిగా చట్టబద్ధమన్నారు.

— o —

న్యూఢిల్లీ, మార్చి 26

జనతా పార్టీ ప్రభుత్వం నిర్వహించిన బంగారం పేం నిలుపుదల ప్రభుత్వం త్వరలకి విచారన జరుపు తుందని ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్ రామన్ లోక్ సభలో ప్రకటించారు.

దొంగనిల్వలు, బాక్ మార్కెట్ నిరోధానికి సలహా మండలి: హైకోర్టుకు ప్రభుత్వం అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 26 : అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెటర్ల వ్యవహారాలను పరిష్కరించేందుకు ఒక సలహా బోరును ఏర్పాటు చేయవలసిందిగా హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి శ్రీ పి. గంగారెడి శాసనమండలిలో తెలిపారు.

పౌర సరఫరాలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ నిత్య వసర వస్తువులను అక్రమంగా దాచి బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రతి 2వేల జనాభాకు ఒక చవుకధరదుకాణం చొప్పున తెరవటం ద్వారా ప్రజలందరికీ నిత్యవసరాలు పంపిణీ చేయటానికి రు. 129 కోట్ల మేరకు కేంద్ర సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు ఆయన చెప్పారు. నిత్యవసర వస్తువుల పంపిణీని పర్యవేక్షించేందుకు గ్రామస్థాయి సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరటం జరిగిందని ఆయన అన్నారు.

నిత్యవసర, రవాణా, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు మొదలైన వాటికి డీజిల్ సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరాయించి నట్లు శ్రీ పి. గంగారెడి చెప్పారు. రాష్ట్రంలో పెట్రోలు సరఫరా పరిస్థితి బాగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్కువ సరఫరాను క్రమబద్ధం చేయటానికి నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంటు సభులతో పాటు లెజిస్లేచర్లకు వంట గ్యాస్ సరఫరా చేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి అంగీకరించారు.

బాగా చర్చించిన తర్వాత మాత్రమే భూమి కొన్ను రద్దుపై ఒక నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడి రెవిన్యూ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధాన మిచ్చారు. మార్కెట్ కొన్ను ప్రస్తుతం ఉన్న నీటి తీరువా, వసతుదారులకు భారం కాబోవని ఆయన వివరించారు. ఇంతకుముందు వరకు పేదలకు భూమి స్వాధీనం చేసే ఉద్దేశాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.

పరీక్షల విధాన సంస్కరణపై సదస్సు

పరీక్షల విధానం సంస్కరణపై సదస్సు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్లు విద్యాశాఖ మంత్రిశాసన మండలిలో తెలిపారు. విద్యా విషయంపై జరిగిన చర్చలో ఆయన పై సమాధానం ఇచ్చారు. ఈ సదస్సుకు దేశంలోని ప్రముఖ విద్యా వేత్తలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా పాల్గొంటారని ప్రస్తుత పరీక్షల విధానంలో తీసుకు రావాల్సిన సంస్కరణలను వారు సిఫార్సు చేస్తారని ఆయన చెప్పారు. ఆసిఫార్సులను క్రోడీకరించి గట్టి విద్యా సంవత్సరంలో అమలు చేయటం జరుగుతుందిన్నారు. టి. టి. డి. సహకారంతో రాష్ట్ర లో ప్రాచ్య భాషల అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించ దలచినట్లు శ్రీ భవనం వెంకట్రాం తెలిపారు.

నకిలీ నాణాల ముద్రితాయంత్రం పట్టివేత

నెల్లూరు జిల్లా గోనుందపల్లి గ్రామంలో నకిలీ నాణాల ముద్రితాయంత్రాన్ని కనుగొన్నట్లు, ఈ సందర్భంగా ఐదుగురిని ప్రాసిక్యూట్ చేసినట్లు ప్రశ్నోత్తరాల సమయంలో హోం మంత్రి శ్రీ పసిం శాసన మండలికి తెలిపారు.

1979 మార్చి 10న నకిలీనాణాల బ్లాకులు, నాణాలు, ఇతర సామగ్రిని కనుగొన్నట్లు మంత్రి చెప్పారు. నెల్లూరు సెషన్సు కోర్టులో కేసు విచారణ జరుగుతోందని ఆయన తెలిపారు

రు 1.6 లక్షల బంగారు నాణాలు

కడప జిల్లాలో మైలవరం డాముప్రాంతంలో జరిగిన త్రవ్వకాలలో రు.1.6 లక్షల విలువగల బంగారు నాణాలు 11వ శతాబ్ది నాటివి బయల్పడినట్లు శాసన మండలిలో రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడి చెప్పారు.

ఆ ప్రాంతంలో మొదట 347 నాణాలు, తర్వాత 134 నాణాలు కనుగొన్నట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఆ బంగారు నాణాలపై ఒక ప్రక్కన షా మహమ్మద్ బాదుషా, షా ఆలం అనే పేర్లు మరొక ప్రక్కన గండికోట 1103 నుండి 1115 అనివ్రాసి ఉందని ఆయన వివరించారు. కొన్ని నాణాలపై హిందూ దేవతల పేర్లు ఉన్నాయున్నారు ఈనాణాలన్నీ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్కియాలజీ డైరెక్టరు వద్ద ఉన్నాయన్నారు.

అస్సాం ఆందోళనకు ప్రతీకారమే బెంగాల్ సంఘటనలు: ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 26 : నేడు బెంగాల్‌లో జరుగుతున్న ఆందోళన అస్సాంలో అస్సామీలు జరుపుతున్న ఆందోళనకు ప్రతీకారమేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లోక్‌సభలో ప్రకటించారు.

అస్సాంలోనే ఈ సమస్య ఉద్భవించిందని, అస్సాం సమస్య పరిష్కారానికి ఆందరూ ప్రభుత్వంతో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అస్సాం ఆర్థిక దిగ్బంధం, దానివల్ల ఉత్పన్నమైన ఉద్రిక్తతపై సభలో శ్రీయుతులు కె. వి. ఉన్నికృష్ణన్, చంద్రపాల్ సైనీ, ఒక దశలో వ్యాఖ్యానించారు.

రాంవిలాస్ పాస్వాన్, మన్ మోహన్‌సింగ్, ఇంద్రజిత్ గుప్తా, సవధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభలో గంటకుపైగా గందరగోళం జరిగింది.

అధికార పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు శేకటు చేస్తూ బెదిరించుకోవడం కనబడింది. ఉప సభాపతి శ్రీ బి. లక్ష్మణ్‌కు పరిస్థితిని అదుపులో పెట్టడం కష్టమైంది. నాంటి శ్రేడ్ యూనియనుకు కూడా పరిస్థితిని అదుపులో పెట్టడం కష్టంగా ఉన్నది అని ఆయన అన్నారు.

తమ పార్టీ అందరిని మించి జాతీయ సమైక్యత పట్ల ఆసక్తి ఉన్నదని శ్రీమతిగాంధి ప్రకటించారు. అస్సాంలో జరుగుతున్న ఆందోళనకు తమ పార్టీ ఏటి సంబంధం లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని యువజన కాంగ్రెస్ (ఐ) ప్రజలు బెంగాలీల ఆందోళనను మాత్రమే ప్రతిబింబిస్తున్నారని అంతకు మించి ఏమీ కాదని ఆమె చెప్పారు.

అస్సాం ఆర్థికు దిగ్బంధం ఢిల్లీనుండి నిర్వహింప బడిందనే ఆలోచనను ఆమె ఖండించారు. తామెప్పుడూ ఆందుకు ప్రోత్సాహం ఇవ్వలేదని, పైపెచ్చు తాము దానిని వ్యతిరేకించామని తెల్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి స్వయంగా న్యాయపైన కోర్కెను విధించడానికో ఈ ఆందోళన జరుగుతున్నట్లు చెప్పారని ఆమె తెలియజేశారు.

ఆర్. ఎస్. ఎస్. అస్సాంలో అల్లర్లనురెచ్చగొడుతున్నదని శ్రీమతి గాంధి తెల్పారు. అక్కడ ఆందోళన నడిపిస్తున్నవారు ఆర్. ఎస్. ఎస్. వారేనని అస్సాంలోని కాంగ్రెస్ (ఐ) సభ్యులను ఆర్. ఎస్. ఎస్. బెదిరిస్తున్నదని చెప్పారు.

అస్సాం విద్యార్థి నాయకులలో పెక్కుమంది పరిష్కారానికి సుముఖంగానే ఉన్నారని, కాని కొన్ని శక్తులు ఈ విషయంలో వారిని పరిష్కారానికి ఒప్పుకో వద్దని, సలహా ఇస్తున్నారని ఆమె తెల్పారు.

పార్టీలో క్రమశిక్షణారాహిత్యం: ప్రధానికి ఆంధ్ర ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 26 : లోక్‌సభలోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఇరవైమందికి పైగా ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకుని అసమ్మతికర్గ నాయకులు పార్టీలో క్రోత్పహిస్తున్న పెచ్చు పెరిగిపోతున్న క్రమశిక్షణా రాహిత్యాన్ని అమెదృష్టికి తెచ్చారు.

ప్రధాని జోక్యం కలిగించుకుని కట్టేసంగా క్రమశిక్షణా రాహిత్యాన్ని అనరివియాలని వారు కోరినట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద పార్టీలో కనబడుతున్న క్రమశిక్షణా రాహిత్యాన్ని ఆమె తీవ్రమైన విషయంగాభావిస్తున్నట్లు ఈ ఎం. పీలు తెల్పారు.

కొద్దిసుంతి మినహా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులంతా సమైక్య పార్టీని, పటిష్ట పైన రాష్ట్రాన్ని వారు కోరుతున్నారని, పార్టీ అంతఃకలహాలను వారు గర్హిస్తున్నారని ఎం. పీ. లు తెలియజేశారు.

కౌన్సిల్ ఉపాధ్యక్షునిగా కేశవరావు ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 26: శాసన మండలి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటించబడింది.

ఈ పదవికి నామినేషన్ వేసింది నిరాకరి శ్రీ సయ్యద్ ముకాదర్ షా శాసనమండలి అధ్యక్షులుగా ఎన్నికయినందుకు ఉపాధ్యక్ష పదవి ఖాళీ పడింది.

మంత్రులు శ్రీ జి. వెంకటస్వామి, శ్రీమతి రోడామిస్త్రీ, శ్రీమతి సరోజినీ పుల్లారెడి, ప్రతిపక్ష నాయకులతో సహా 19 మంది ఎం.ఎల్.సి. లు శ్రీ కేశవరావు పేరును ఉపాధ్యక్ష పదవికి ప్రతిపాదించి, బలపరచారు.

శ్రీ కేశవరావు ప్రముఖ విద్యార్థి నాయకుడుగా ఉండేవారు. విశ్వ విద్యాలయస్థాయిలోను, జాతీయ స్థాయిలోను ఆయన అత్యున్నత పదవులకు ఎన్నుకో బడారు. 1978లో హైదరాబాదు నగర ఇంజినీయరింగ్ కార్మిక సంఘం మండి ఆయన శాసన మండలికి ఎన్నికయ్యారు.

రెండేళ్ళ స్వల్ప వ్యవధిలోనే శాసన మండలి సభ్యునిగా ఆయన తనసామర్థ్యాన్ని చాటారు. శ్రీరావుకు కార్మిక సంఘాలతోను, సాంఘిక సంస్థలతో సహా సంబంధం ఉన్నది.

శ్రీరావు ఎం. ఎ. పట్టాపై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పి. హెచ్.డి.మొదలు పెట్టారు. ఆయన జర్నలిజం శాఖలో అధ్యాపకుడిగా పనిచేశారు.

ఆయన వయస్సు 40 సంవత్సరాలు. ఆయన కాంగ్రెస్ (ఐ) ఆంధ్రప్రదేశ్ విభాగం కార్యదర్శి కూడా.

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెంచు శ్రీ రావు ఉపాధ్యక్షునిగా ఎన్నికై నందుకు అభినందించారు.

పోరంబోకు భూముల పంపిణీకి చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 26 : పోరంబోకు భూములను భూమిలేనివారికి పంచేందుకు వీలుగా తగు చర్యలు తీసుకుంటున్నామని తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానంగా రెవిన్యూ శాఖమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడి సమాధాన మిచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. పంచాయితీ, పోరంబోకులు పి. డబ్ల్యు. డి. పోరంబోకులు అని అనేక రకాల పోరంబోకులను అనాదాన భూములుగా మార్చేవిషయం పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కలెక్టర్లకు కొన్ని అధికారాలిచ్చామన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 33 సంవత్సరాలైనా అధికారుల నైపుణ్యంలో మార్పు రాలేదనడం సరికాదని, వారు సేవా తత్పరతలోనే పని చేస్తున్నారని మంత్రి అన్నారు. తుపానులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు వారు రాత్రింబవళ్ళు, పగలనక పని చేస్తూ ప్రజలకు ఎంతగానో తోడ్పడుతున్నారని చెప్పారు.

రెవిన్యూ రికార్డులు సరిగా ఉండేటట్లు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్రంలో పెట్రోలు సరఫరా పరిస్థితి బాగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్కువ సరఫరాను క్రమబద్ధం చేయటానికి నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంటు సభులతో పాటు లెజిస్లేచర్లకు వంట గ్యాస్ సరఫరా చేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి అంగీకరించారు.

బాగా చర్చించిన తర్వాత మాత్రమే భూమి కొన్ను రద్దుపై ఒక నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడి రెవిన్యూ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధాన మిచ్చారు. మార్కెట్ కొన్ను ప్రస్తుతం ఉన్న నీటి తీరువా, వసతుదారులకు భారం కాబోవని ఆయన వివరించారు. ఇంతకుముందు వరకు పేదలకు భూమి స్వాధీనం చేసే ఉద్దేశాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.

10 రాష్ట్రాల బడ్జెట్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 26 రాష్ట్రపతి పాలనలో గల 10రాష్ట్రాల బడ్జెటులను పార్లమెంట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్.

కళాపోషణ

"ఆయన లక్షలక్షలు సంపాదించాలనుకుంటున్నాడు స్వామీ! కానీ సిగ్గు, అభిమానాలవల్ల ఆ పని చెయ్యలేక పోతున్నాడు. అవి పోయేట్టు ఏదైనా మంత్రం ఉపదేశించండి!"

వివాహ ప్రకటన

అందమైన వధూవరులకు సంబంధములు మా వంశంలో ఉన్నవి. ప్రాపెక్టసుకు 50పై. స్టాంపులు పంపండి. గోలి బాలిరెడ్డు, గోలివారి పేరి, మంగళగిరి— 522 503.

జ్యోతిష్యం

ఉద్యోగ ప్రయత్నం, వ్యాపార వృద్ధి, కోర్టు వ్యవహారములు, వివాహములకు ప్రేమభంగం, సంతానదోషం, ఆరోగ్యం, తత్పల్పం మొ. సమస్యలకు (వ్రాసూ 50 పైసల స్టాంపులు, పేరు, వ్రాసే స్థలం పంపితే—తగిన పలితో, శాంతిక్రియావిధానం వ్రాసి పంపెదము.

ఎస్. ఏ. మణి, M.A., జ్యోతిష్యులు నరసాపురం, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లా

నోటీసు

ఆంధ్రప్రదేశ్ బెగాస్సి ప్రొడక్ట్స్ లిమిటెడ్

తేది: 10—1—1980 నుండి 5 సంవత్సరముల వరకు శ్రీ కే. వి. ఎస్. ఎస్. శంభు ప్రసాద్‌ను లాగ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించుటకు 1956 సం. కంపెనీ చట్టము—సెక్షన్ 269, మరియు ఇందుకు సంబంధించిన యితర నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వపు అనుమతి కొరకు దరఖాస్తు చేయుదలచినదని 1956 సం. కంపెనీ చట్టం సెక్షన్ 640 ని ప్రకారము యిందుమూలంగా నోటీసు యివ్వడమైనది.

బోర్డు అనుమతి ప్రకారం.

కె.వి.ఎస్.ఎస్.శంభుప్రసాద్
విలకొల్లు. మేనేజింగ్ డైరెక్టర్.

పీలునామా నోటీసు

ఎగ్జిక్యూషను నెం. 2/1980

కర్నూలుజిల్లా నంద్యాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా నంద్యాల గ్రామ కాపురస్తులు గావలరం పోబులరెడ్డిగారి కుమారుడు వెంకటరెడ్డి తన జాయింట్ కుటుంబ స్థిర చరాస్తులలో నమిస్తిన తనకుగల అర్ధభాగం వాటా ఆస్తి తన అనంతరం తన భార్య అంబుసి వెంకట సుబ్బమ్మ స్వాధీనపరచుకొని దాని విక్రయాది హక్కులు లేకుండా అందరి అంగీకారం తన జీవితకాలం వరకు అనుభవించు లాగున్నూ ఆమె అనంతరం సదరు వెంకటరెడ్డి కుమారుడయిన వెంకట్రామిరెడ్డి యొక్క కుమారుడు వెంకట శేషుపేరి రెడ్డి స్వాధీన పరుచుకొని దాని విక్రయాది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించు లాగు 13—4—1979 తేదిన జరిగిన విలునామాను వ్రాయించి అప్పి సదరు వీలునామా రిజిస్ట్రేషన్ చేయించుకోకుండానే సదరు వెంకట రెడ్డి నంద్యాలలో—4—1—80వ తేదిన చనిపోయినారనియు చెప్పుచు ఆయన భార్య వెంకట సుబ్బమ్మ సదరు విలునామాను విచారణ నిమిత్తం ఈ కార్యాలయంలో 14—3—80 తేదీ దాఖలు చేసినది. కావున సదరు విలునామా పుట్టుత్తిని గురించి ఈ కార్యాలయములో 17—4—80 తేదీ పగలు 10 గంటలకు విచారణ ప్రారంభింప బడును. విలునామాను ఆక్షేపించు కక్ష దారులు వారుందా లేనాటికి స్వయముగా గాని లేక అధికారంపొందిన వకీలు ద్వారాగాని ప జరరయి తమ ఆక్షేపణలు తెలుపు కొనవచ్చును. సాక్షులకు సమనులు చేయించుకో దలచిన కక్ష దారులు వారు దాకు పదిరోజులు ముందుగా ప జరరయి సమనులు చేయించుకొన వచ్చును.

సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం, నంద్యాల. 14—3—1980.

డి. వెంకటేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్.

నాగార్జున యూనివర్శిటి

నాగార్జునసాగర్—522 510

ప్రకటన

ఈ ఆఫీసు జారీచేసిన నెం. NU-Engg-RF.80 dtd. 2.80 నుసరించి ఈ యూనివర్శిటి రిజిస్ట్రేషన్ నిమిత్తమై దరఖాస్తులు స్వీకరించుటకు గడువును 31 మార్చి 1980 తేదీ పొడిగించబడినట్లు కైన ప్రకటనను సవరించి మరి తెలియ జేయడమైనది. స్టీలు, టిన్, పర్నిచరు, శానిటరీ వేర్, బోర్డ్‌వేర్, ఇటుకలు, కలప, ఇసుక, సిమ్స్, సిటీ సరఫరా సామగ్రి, సెయింట్సు, పెంకులు, ఎలక్ట్రికల్ ఫిక్చర్ సామగ్రి, ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ మొదలైనవాని సరఫరా చేయగలవారు రు. 100 లు నాగార్జున యూనివర్శిటి, నాగార్జునసాగర్ పేర్న రిజిస్ట్రేషన్ రుసుముతో క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి తమ పేర్లు రిజిస్టర్డు చేయించుకొనవలెను. రిజిస్ట్రేషన్ ఫీజు ఒకసారి చెల్లించిన దరిమిలా ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు యూనివర్శిటి హక్కు కలిగి ఉంటుంది.

డి. మురళీకృష్ణ, ఐ. పి. ఎస్., రిజిస్ట్రార్.

తేది 20.3.80

"జునూన్" హిందీ చిత్రానికి ఫిలింఫేర్ అవార్డు ప్రకటన

బొంబాయి, మార్చి 26:

శశికపూర్ నిర్మించిన హిందీ చిత్రం జునూన్ కు ఉత్తమ చలన చిత్రానికిచే ఫిలింఫేర్ అవార్డు లభించింది. ఆ చిత్ర దర్శకుడు శ్రీ శ్యాం బెనెగల్‌కు ఉత్తమ దర్శక అవార్డు ప్రకటించారు.

గోల్‌మాల్ లో నటించిన అమోల్ పాలేకర్ ఉత్తమ నటుడుగాను, నవుకర్‌లో నటించిన జయబాదురి ఉత్తమ నటిగాను ఎన్నికయినారు. దాదా లో నటించిన అమితాబ్‌బచ్చన్ ఉత్తమ సహాయ నటుడుగా లాహాక్ దోరంగ్ లోనటించిన హెలెన్ ఉత్తమ నటియు నటిగా అవార్డులు అందుకున్నారు.

దూరియన్ కథారచయిత శంకర్ శేష్‌కు ఉత్తమ కథకు అవార్డు లభించింది. గోల్‌మాల్ చిత్రానికి మరో రెండు అవార్డులు కూడా లభించాయి. అందులో పోస్ట్ నటుడుగా నటించిన ఉత్పల్‌దత్‌కు అనోఖేసాల్ పాటపాడిన గుల్‌జార్‌కు ఈ అవార్డులు ప్రకటించారు

దాదా చిత్రంలో దిల్‌కే తుకడే అనేపాట పాడిన నేపథ్య గాయకుడుయేసుదాసుకు, మీరా లో మేరీతో గిరిధర గోపాలా అనే పాటపాడిన నేపథ్య గాయని వాణీ జయరామ్‌కు ఉత్తమ నేపథ్య గాయని గాయకులు కుదే శించిన అవార్డులు లభించాయి. గరమ్ అనే చిత్రానికి ప్రత్యేక అవార్డు సిఫార్సు చేయబడింది.

—:o:—

ఢాకాలో బెంగాలీలు కాని ముస్లింల ప్రదర్శన

ఢాకా, మార్చి 26:

బెంగాలీయేతర ముస్లింలు కొన్నివేల మంది తమను పాకిస్తాన్‌కు పంపమని కోరుతూ ఇక్కడ ప్రదర్శనలు జరిపారు. పాకిస్తాన్‌కు తమ మాతృభూమిగా వారు పరిగణిస్తున్నారు.

పాకిస్తాన్ జాతీయ దినోత్సవ సందర్భంగా వీరి ప్రదర్శనలు జరిపారు. వీరిని ఇక్కడ బిహారీలనటం పరిపాటి.

నాగార్జున యూనివర్శిటి

నాగార్జునసాగర్—522 510

ప్రకటన

ఈ ఆఫీసు జారీచేసిన నెం. NU-Engg-RF.80 dtd. 2.80 ననుసరించి ఈ యూనివర్శిటి రిజిస్ట్రేషన్ నిమిత్తమై దరఖాస్తులు స్వీకరించుటకు గడువును 31 మార్చి 1980 తేదీ పొడిగించబడినట్లు కైన ప్రకటనను సవరించి మరి తెలియ జేయడమైనది. స్టీలు, టిన్, పర్నిచరు, శానిటరీ వేర్, బోర్డ్‌వేర్, ఇటుకలు, ఇసుక, సిమ్స్, సిటీ సరఫరా సామగ్రి, సెయింట్సు, పెంకులు, ఎలక్ట్రికల్ ఫిక్చర్ సామగ్రి, ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ మొదలైనవాని సరఫరా చేయగలవారు రు. 100 లు నాగార్జున యూనివర్శిటి, నాగార్జునసాగర్ పేర్న రిజిస్ట్రేషన్ రుసుముతో క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి తమ పేర్లు రిజిస్టర్డు చేయించుకొనవలెను. రిజిస్ట్రేషన్ ఫీజు ఒకసారి చెల్లించిన దరిమిలా ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు యూనివర్శిటి హక్కు కలిగి ఉంటుంది.

డి. మురళీకృష్ణ, ఐ. పి. ఎస్.,
తేది 20.3.80 రిజిస్ట్రార్.

శ్రీ. పూ. పదివేల ఏండ్లనాటి గుహాలయాలు

గ్వాలియర్, మార్చి 26:

మొరేనా జిల్లా పహార్‌గావ్ సమీపాన వింధ్యాచలములయిన శ్రీ. పూ. పదివేల సంవత్సరాలనాటి చరిత్ర కందని కాలానికి చెందిన గుహాలయాలు, రాక్ పెయింటింగులు ఇటీవల బయటపడ్డాయి. వర్సిటీ మిచిగన్ విశ్వవిద్యాలయంలో భాషా శాస్త్రాచార్యుడుగా పని చేస్తున్న డా. డి. పి. ఎస్. ధారకేశ్ వీటిని ఇటీవల కనుగొన్నారు.

600 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఈ గుహాలయాలు, రాక్ పెయింటింగులు ఉన్నట్లు మొదటిసారిగా 1970 నవంబరులో ఆయన కనుగొన్నారు. అంటే ఈ గుహాలయాలకు వీటి పోలిక కనిపించింది. కొత్తగా కనుగొన్న ఈ గుహాలయాల నిండా అడవి తేనెటీగలు పెట్టిన తేనెటుట్లు కనిపించాయి.

ఈ గుహలలోను, బయట కొండరాళ్ల మీద చెక్కి ఏ చిత్రాలలో జింకలు, ఎనుములు పశువులు, కుక్కలు, పాములు, గుర్రాలు, ఏనుగులు, విల్లంబులు కత్తులు బల్లాలు ధరించిన వనమనులు, ఏనుగులు, గుర్రాలు ఎక్కిన రథికులు శిల్పాలు ఉన్నాయి. శ్రీ ద్వారకేశ్ ఏప్రిల్ రెండవ వారంలో మరోసారి ఈ గుహలను సందర్శించి పరిశీలనలు సాగించనున్నారు. ఆయన కొందరు పురావస్తు శాస్త్రజ్ఞులను కూడా వెంట తీసుకువెడతారు. ఇందుకు విదేశీ ఆర్థిక సహాయం ఆయనకు లభించనున్నది.

వనపర్తి డివిజన్ విద్యుదుద్యోగుల సమావేశం

హైదరాబాదు, మార్చి 26

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖలో ఉద్యోగులయూనియన్ వనపర్తి డివిజన్ సర్వసభ్య సమావేశం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు శ్రీ అబుల్ రసూల్ అధ్యక్షతన వనపర్తిలో జరిగింది. ఈ శాఖ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు ఇటీవల పోలిక కనిపించింది. కొత్తగా కనుగొన్న ఈ గుహాలయాల నిండా అడవి తేనెటీగలు పెట్టిన తేనెటుట్లు కనిపించాయి.

ఈ గుహలలోను, బయట కొండరాళ్ల మీద చెక్కి ఏ చిత్రాలలో జింకలు, ఎనుములు పశువులు, కుక్కలు, పాములు, గుర్రాలు, ఏనుగులు, విల్లంబులు కత్తులు బల్లాలు ధరించిన వనమనులు, ఏనుగులు, గుర్రాలు ఎక్కిన రథికులు శిల్పాలు ఉన్నాయి. శ్రీ ద్వారకేశ్ ఏప్రిల్ రెండవ వారంలో మరోసారి ఈ గుహలను సందర్శించి పరిశీలనలు సాగించనున్నారు. ఆయన కొందరు పురావస్తు శాస్త్రజ్ఞులను కూడా వెంట తీసుకువెడతారు. ఇందుకు విదేశీ ఆర్థిక సహాయం ఆయనకు లభించనున్నది.

గొట్టపు బావులకై విజ్ఞప్తి

ఆదోని, మార్చి 26:

కసిగి ప్రాంతంలో ప్రతి వేసవి కాలంలో పులు ఎ.డిపోయి ప్రజలు త్రాగునీటికై బాధపడుతున్నారు. నీటి ఎద్దడి నివారణకు ఈ కరవుపీడిత ప్రాంతమైన కసిగి ప్రాంతంలో ముఖ్యంగా హరిజనవాడ బస్తీలందు. మారెటుటలో గొట్టపు బావులు తవ్వించాలని కసిగి గ్రామ పంచాయితీ తాత్కాలిక సర్పంచ్ శ్రీ ఎస్. షేక్ అహ్మద్ సర్వాలు జిల్లాకలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

(స్వ. వి.)

జనతా ప్రభుత్వ పతనానికి కారణం

కొనసాగుతున్న తరువాత

జనతా ప్రభుత్వం ఎందుకు, ఎలా పతనమైంది?

ఈ ప్రశ్నలకు లోక్‌దల్ నాయకుడు శ్రీ జాతి ఫెర్నాండెస్ సమాధానమిచ్చారు. ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కుంభారీ దేశాయ్ ప్రధానిగా నియమించబడినప్పుడె జనతా పార్టీ కి సమస్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు. 1977 ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పార్టీ సరిగా అర్థం చేసుకో లేకపోయిందని ఆయన చెప్పారు. ప్రజల నాయకత్వం మారాలనే కాకుండా ప్రభుత్వ విధానాలలో కూడా మార్పు రావాలని కోరుతున్నారని చెప్పారు.

ఈ సమస్యాన్ని శ్రీ దేశాయ్ నాయకత్వంలోని పార్టీ అర్థం చేసుకో లేకపోయిందని శ్రీ ఫెర్నాండెస్ చెప్పారు.

తాను జనతా ప్రభుత్వంలో చేరకుండా ఉండాల్సిందని కూడా ఆయన అన్నారు. ఆయన జనతా ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పని చేశారు.

పారిశ్రామిక ప్రవీణ నక్కా సూర్యనారాయణ కాలధర్మం

కాకినాడ, మార్చి 26: ప్రముఖ రోడ్డు రవాణా మోటారు విభాగాల ఉత్పత్తి సంస్థ, శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు, పారిశ్రామిక ప్రవీణ డా. నక్కా సూర్యనారాయణమూర్తి మొన్న హైదరాబాద్‌లోని నిజాం ఆర్థోపెడిక్

ఆసుపత్రిలో నిర్యాణం చెందారు. వీరి వయస్సు 70 సంవత్సరాలు. వీరికి భార్య, కుమారుడు కలరు. ప్రసిద్ధ పారిశ్రామికవేత్తగా పేరు పొందిన డా. సూర్యనారాయణమూర్తిని హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం వారు 1976లో ప్రత్యేకమంగా "పారిశ్రామిక ప్రవీణ" గౌరవ డిగ్రీతో సత్కరించారు.

డా. సూర్యనారాయణమూర్తి కాకినాడలో శ్రీ అరుణ ఆటోమొబైల్స్ మేనేజింగ్ పార్టనర్. ఇక్కడికి సమీపంలోని తమ స్వగ్రామమైన కరవలో శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు. కరవలో తన పేరులో ఉన్న డా. నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లాపరిషత్తు హైస్కూలుకు 5 ఎకరాల భూమిని, దాని భవన నిర్మాణానికి రు. 25 వేలు విరాళంగా యిచ్చారు.

నిన్నటి ఉదయం డా. మూర్తి భౌతిక కాయాన్ని ఆయన కుమారుడు వెంకటేశ్వరరావు, ఆయన వియ్యంకుడు, శాసనసభ్యుడు శ్రీ బరుదా సూర్యనారాయణమూర్తి హైదరాబాద్ నుండి ఇక్కడకు తీసుకొనిరాగానే, ఎస్. ఆర్. ఎస్. టి. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. ఆర్. చౌదరి, డైరెక్టరు శ్రీ మండ్రు శ్రీహరి, కార్యదర్శి శ్రీ పి. ఎస్. రాజా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ కంటిపూడి సారథి, ట్రాన్స్‌పోర్టు మేనేజరు శ్రీ ముంతా నరసింహమూర్తి, వర్క్‌షాప్ మేనేజరు శ్రీ ఎం. వి. సుబ్బారావు, ఫ్యాక్టరీ చీఫ్ ఇంజనీరు శ్రీ టి. వి. భూమయ్య, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి, స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. విష్ణుమూర్తి, కాసన సభ్యుడు శ్రీ కె. వి. సీహెచ్. మోహనరావు, వర్కర్ ఫీడ్‌బ్యాక్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. వి. హరనాథ్ ప్రభృతులు డా. మూర్తి భౌతిక కాయంపై పుష్పమాలలు ఉంచి తమ శ్రద్ధాంజలి ఘటించారు. డా. మూర్తి మృతికి సంతాప సూచకంగా ఎస్. ఆర్. ఎం. టి. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కాదరి నేడు కంపెనికి సెలవు ప్రకటించారు.

కాకినాడ పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ పి. బాలకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, రీజినల్ ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీ టి. ఎల్. ఎన్. గాంధి, జస్ వోసర్ శ్రీ నంబర కృష్ణారావు, శ్రీ దేవిపెట్టి బ్రహ్మరాజు, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ [ఐ] కోశాధికారి శ్రీ పాటుల సీతారామయ్య, ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన డా. ఎస్. వి. ఎస్. నాయుడు, ప్రభృతులు డా. మూర్తికి తీవ్ర సంతాపం తెలియజేశారు.

కీ. శే. మూర్తి భౌతిక కాయానికి [చితికి] ఆయన కుమారుడు వెంకటేశ్వరరావు నిప్పు అంటించారు. దహనసంస్కారము ముందుగా కీ. శే. మూర్తి భౌతిక కాయాన్ని అందంగా అలంకరించబడిన మోటారు శకటంపై ఉంచి స్మశాన వాటికకు పూరేగింపుగా తీసుకొని వెళ్లారు.

ఆగడానికి దిగిన గుంపుపై పోలీసుల లాఠీ ఛార్జి

బెంగుళూరు, మార్చి 26: హర్తాల్ జరుపబడిన నిమానీ (బెల్గాం జిల్లా) లో రాళ్లు రువ్వుతున్న గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జి జరిపినట్టు, బప్పనాయి గోళాలు ప్రేల్చినట్టు ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

రాళ్లు తగిలి ఆరుగురు పోలీసులు గాయపడ్డారు. వీరిలో డెప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కూడా వున్నారు.

నిమానీలో నలుగురు, అంతకన్న ఎక్కువ మంది గుమి కూడరాదని, మారణాయుధాలను వెంట తీసుకుని వెళ్లరాదని ఆంక్షలు విధిస్తూ నిషేధాజ్ఞలను జారీ చేశారు. ఇవి వారం రోజులపాటు అమలులో ఉంటాయి.

విద్యుచ్ఛక్తి సరఫరా పరిగా జేనందుకు నిరసనగా మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఇచ్చిన పిలుపుపై హర్తాల్ జరిగింది.

శాసన సభలోని మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యుడు శ్రీ బి. జి. సి. అవసే నాయకత్వంలో వెయ్యిమంది చీప్ ఇంజనీర్‌ను కలుసుకోడానికి విద్యుత్ బోర్డు కార్యాలయానికి వూరేగింపుగా వెళ్లారు. చీఫ్ ఇంజనీరు రావడం ఆలస్యమైనట్లు తెలుస్తున్నది. దానితో ప్రదర్శకులు ఆగ్రహం చెంది రాళ్లు రువ్వడం ప్రారంభించినట్లు ఈ వార్తలు తెలుపుతున్నాయి.

పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి లాఠీ ఛార్జి జరిపారు. ఫలితం లేకపోగా మరాడు బప్పనాయి గోళాలను ప్రేల్చారు.

కమ్యూనిస్ట్ పార్టీ ఎన్నికల సర్దుబాటు

పాట్నా, మార్చి 26:

రాబోవు విధాన సభ ఎన్నికలలో కలిసి పని చేయడానికి లిబరేషన్ శాఖకు చెందిన భారత కమ్యూనిస్ట్ పార్టీ, మార్క్సిస్టు పార్టీ ఎన్నికల పొత్తు కుదురు కోవడానికి నిశ్చయించుకున్నాయి. పరస్పరమే కాక ప్రజాస్వామిక పక్షాలతోనూ పాటుపడాలని నూ ఎన్నికల పొత్తు కుదుర కునేందుకు కూడా నిర్ణయించుకున్నాయి.

భారత కమ్యూనిస్ట్ పార్టీ లిబరేషన్ శాఖ కార్యదర్శి శ్రీ సునీల్ ముఖర్జీ, మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సీయూపరశరవత్రీ పాట్నా నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

అధికార ప్రభుత్వ చేస్తున్న అరాజక చర్యలను అరికట్టడం కోసంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ కలసి పోరాడాలని ఈ ఎన్నికలసర్దుబాట్లు అందుకేనని వారు చెప్పారు.

(హి. వ.)

రాయలసీమ రెజిస్ట్రేటర్ల సమావేశం

హైదరాబాదు, మార్చి 26:

రాయలసీమ ప్రాంతంలని రెజిస్ట్రేటర్ల మంత్రులు, ఎం. పీ.ల సమావేశం తిరుపతిలో ఏప్రిల్ 10న జరుపాలని ఇక్కడ జరిగిన రాయలసీమల రెజిస్ట్రేటర్ల సమావేశం నిర్ణయించింది. రాయలసీమ ప్రాంతంలోని సమస్యలు ముఖ్యంగా రాయలసీమకు కృష్ణా జలాల పంపిణీపుగురించి ఈ సమావేశం చర్చిస్తుంది. ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

శాసనసభ్యుడు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి అధ్యక్షతన చిత్తూరు జిల్లా రెజిస్ట్రేటర్లతో ఒక అధ్యయన సంఘం ఏర్పాటుకుంటుంది. రాయలసీమ ఆభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ పైపులాటిగ్ అధ్యక్షతన 21 మంది సభ్యులతో సంఘం ఏర్పాటుకుంటుంది.

న్యూఢిల్లీ, మార్చి 26

కొండ ప్రాంతమైన తిరుపతిలో రాత్రి పూట విమాన సర్వీసులను నిర్వహించడం కేవలం దయకమైనది కాదని పౌరవిమాన యానమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ లోక్‌సభకు తెలిపారు.

ఋణము లభించును

భూమి, భవనములు, థియేటర్లు, షెడ్లు, లోటలు, ఫ్యాక్టరీ, మిల్లు, రిమిటెన్స్ మరియు ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలు మొదలగునవి హామీపై సరళమైన వడ్డీ రేట్లుపై దీర్ఘకాలపు ఋణములు సులభ వాయిదాలపై లభించును. వ్రాయండి లేదా సంప్రదించండి. సమయం—11 నుండి సా. 5 గం.వరకు.

United Finance Corporation

107, C. P. Tank Road, 1st Floor, Near Jain Udyog Gruha, BOMBAY-400004. Phone: 383848; 362668
(Correspondence in English only)

ప్రవేశమునకు ప్రకటన

1. బెలిగ్రీఫ్&టైరింగ్, 2 టెలిపోర్ ఆపరేటరు, 3 రేడియో సర్వీసింగ్, 4 బ్యాంకింగ్, 5.అకౌంటన్సీ, [6]ఆగ్రికల్చరల్ మొ. కోర్సులకు దరకాస్తులు స్వీకరించబడును. ప్రత్యేక శిక్షణ పొంది గవర్నమెంటు డిప్లొమాలు పొందవచ్చును. హాస్టలు వసతి పాయములు, స్కాలర్‌షిప్ సౌకర్యము గలవు. స్త్రీలకు ప్రత్యేక హాస్టలు వసతికలదు. వివరములకు మరియు అప్లికేషన్ పారమునకు రూ. 3లు ఎం.ఒ. లేక పోస్టల్ ఆర్డరు పంపి పొందవచ్చును.

అర్హతలు : ఎస్. ఎస్. ఎల్. సి., ఆపై విద్యార్హత.

గమనిక : 2, 3, 4 కోర్సులకుతప్ప మిగతా వానికి పోస్టల్ కోచింగ్‌కలదు.

పై కోర్సుల ఇన్‌స్ట్రక్టర్ల నియామకము కొరకు డిప్లొమాలు కలిగిన అభ్యర్థుల నుండి 9" × 4" సైజు కవరులో స్వదస్తూరితోపాటు సెల్ఫ్ అడ్రస్‌కల కవరు తోపాటు వలయు స్టాంపులుపంపి, రు 5లు పోస్టల్ఆర్డరు, పాస్‌పోర్టు సైజు ఫోటో జతపరచి పంపవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు స్వంతఖర్చులతోవోజరు కావలెను. ఇంటర్వ్యూ వారం రోజులు అడ్మిషన్లకు మునుపు పంపబడును.

ప్రిన్సిపాల్ : సెంట్రల్ టెక్నికల్ కాలేజి
కుమార కాలనీ, మద్రాసు—600 026.

పోస్ట్ నెం. కొల్లూరు 39 స్థాపితం 6—6—1949

సుప్రసిద్ధ ఆదర్శ విద్యా సంస్థ

శ్రీ రామా రూరల్ కళాశాల (గురుకులమ్)

చిలుమూరు, (వయా) అనంతవరం, తెనాలి [R.M.S.]
గుంటూరు జిల్లా

7 కామన్, 10 పబ్లిక్ పరీక్షలకు మరియు అనుబంధ తరగతులకు సుశిక్షణ ఇవ్వబడును. ఇంటర్ మీడియట్‌కు తెలుగు, ఇంగ్లీషు మీడియమ్‌లలో యం.పి. సి., బి. పి. అండ్ సి. ఇ. సి. గ్రూపులలో శిక్షణ యివ్వబడును.

వాగర్థున రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక తరగతులు ఏప్రిల్ 16 నుండి ప్రారంభింపబడును.

మెడికల్ అండ్ ఇంజనీరింగ్ ఎంట్రెన్సు పరీక్షలకు సుశిక్షణ యివ్వబడును.

1979 మార్చి 7 కామను పరీక్షలో 100% ఉత్తీర్ణులైరి.

నెంబర్లు : 3281 ఇ నుండి 3311 ఇ వరకు

10వ తరగతి పబ్లిక్ పరీక్షలో 100% ఉత్తీర్ణులైరి.

ప్రథమశ్రేణి: 229866, 230267 నుంచి 230269, 230272 నుంచి 230278 మరియు 230903

ద్వితీయశ్రేణి: 230016, 230261 నుంచి 230264, 230266 230271, 230279 నుంచి 230285, 230287 నుంచి 230290, 230292 నుంచి 230294

తృతీయశ్రేణి : 229885, 230265, 230270, 230291.

హాస్టల్, లేబొరేటరీ వసతులు గలవు.

పట్టణ వాతావరణమునకు దూరముగ ప్రశాంతతతో నడుపబడుచున్న రాష్ట్ర స్థాయిలో ఏకైక విద్యా సంస్థ

కొలసాని వెంకట సుబ్బయ్య చౌదరి, మేనేజర్.
కె. యమ్. సుధసూధనరావు, ఎం. ఏ. బి.ఇడి., ప్రిన్సిపాల్.

Suvarna

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము ధర్మసంస్థ - మదరాసు

1979 వ సంవత్సరము డిసెంబరు నెల 31 వ తేదీన మూలధన సొత్తుల సంక్షిప్త పట్టి

మూలధనము, అప్పులు	రూ — పై.		ఆస్తులు, అప్పులు	రూ. పై.	రూ. పై.
			స్థిరాస్తులు		2462204—84
భవనమున సెలవులు నిల్వలు	470804—84		ఇత్తడి సామానులు		10490—35
ఇంప్రూవుమెంటు ఫండు	89280—00		వర్నిచరు, ఎలెక్ట్రిక్ ఫిట్టింగులు వగైరా		49572—61
బాయగ డిపాజిట్లు, అడ్వాన్సులు	109621—10		రావలసిన బాకీలు:		
డిప్రిసియేషన్ ఫండు	21055—80		1. అద్దెలు	152123—50	
ప్రావిడెంటు ఫండు	251279—17		2. ఇతరములు	105285—21	257408—71
సెక్యూరిటీ డిపాజిట్లు	2600—00		గవర్నమెంటు పత్రములు, బ్యాంకు డిపాజిట్ వడ్డీ నిమిత్తం హైకోర్టు	242119—48	
రిజర్వు ఫండు	64119—92		ఇతరములు :		
ఎండోమెంట్సు ఫండ్ అందుపై వడ్డీ	134273—68		1. బాయగ డిపాజిట్లు, అడ్వాన్సులు	95785—30	
గ్రాట్యుయిటీ ఫండు	41335—11		2. డిప్రిసియేషన్ ఫండ్ డిపాజిట్లు	21000—00	
శేషిటలు ఫండు	3331732—47		3. ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లు	215795—57	
			4. సెక్యూరిటీ డిపాజిట్లు	2800—00	
			5. రిజర్వు ఫండు డిపాజిట్లు	616167—50	
			6. ఎండోమెంటు ఫండు డిపాజిట్లు	151203—00	
			4. గ్రాట్యుయిటీ ఫండు డిపాజిట్లు	42150—34	
			8. ఇంప్రూవుమెంటు ఫండు నిల్వ రొక్కం, బ్యాంకు వగైరా	179600—00	1566621—19
					139804—39
మొత్తం :	4486102—09		మొత్తం :		4486102—09

Examined and found correct
Sd. B. PURUSHOTTAM & Co.
Chartered Accountants & Auditors.

K. V. VENKATACHALAPATHI,
Chief Accountant.

M. VENKATARAMANA, B. Sc.,
Secretary.

Committee of Management
SRI COLLAH VENKATA CUNNIAH CHETTY
Dharmakarta & President

SRI A. SAGAR, B. Sc., L. P. T.,
Correspondent and Member-in-charge of Schools.

SRI V. KRISHNAIAH, B. Com., F. C. A.
Member-in-charge of Market & Revenue.

SRI P. VEERASIMHA GUPTA, B. Sc.,
Member-in-charge of Office Administration & Works.

SRI P. KRISHNA MURTHY B. Sc., (Text)
Member-in-charge of Hostels.

SRI C. VENKATACHALAM, B. Com., D. B. M.
Member-in-charge of Finance.

SRI NATHELLA AUDIKESAVULU GUPTA,
Member-in-charge of Devastanam Annasathram & C. S. Hall.

20 - 3 - '80
Madras - 600 001.

APPSC Advt. No. 8/80

ఆంధ్రప్రదేశ్ మంత్రిత్వ సర్వీసులోనూ, మరియు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులోనూ అప్పర్ డివిజన్, స్టెనోగ్రాఫర్ల వుద్యోగాలలో పరామర్శ విధానమునకు పోటీ పరీక్షలో ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడు చున్నవి.

అర్హతలు : 1. పి. యు. సి. లేదా ఇంటర్మీడియట్.

ఈ క్రింది ప్రభుత్వ సాంకేతిక పరీక్షల యందు వుత్తీర్ణులై వుండాలి. (ఏ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేదా తమిళనాడు ప్రభుత్వముల సాంకేతిక విద్యాశాఖలచే నిర్వహించ బడిన హయ్యర్‌గ్రేడ్ షార్టుహాండ్‌నందు నిముషమునకు 120 వాటల స్పీడుటెస్ట్ (బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లేదా తమిళనాడు ప్రభుత్వంయొక్క సాంకేతిక విద్యాశాఖచే నిర్వహించబడిన హ

త్వరపడండి!
పరిమితంగానే ఉన్నాయి
ఖేతాన్ ప్యాన్‌లు
సరసమైన్న ధరకు లభిస్తాయి
సంప్రదించండి: జగదీష్ & కో, Ph: 1074
దేవి రోడ్, నిజామాబాద్-500001

అసెంబ్లీకి కొత్త భవనం అనవసరం: సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 26 :

ప్రస్తుతం అసెంబ్లీకి పక్కాభవనంవుండగా కొత్త భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి పంకల్పించడాన్ని కాంగ్రెసు (ఐ) శాసన సభ్యులు ఒక్కవుమ్మడి ప్రకటనలో విమర్శించారు. ఉత్పత్తి కూడిన పనులకాని ఇటువంటి పనికి నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి దుబారా చేయడమేనని వారు అన్నారు. ప్రజలఅవసరాలను పూర్తిగా విస్మరించారనడానికి కేటి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్నివుధృతం చేయాలని వారు చెప్పారు. ఇప్పటికీ మించి పోయిందిలేదని ఈ భవన నిర్మాణ పనిని నిలిపివేయాలని ఉత్పత్తితో కూడిన పనులకు నిధులు తిరిగి కేటాయించాలని వారు కోరారు. వ్యవసాయదారులకు బదులుగా ప్రజల అవసరాలపై శ్రద్ధ చూపాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎం. ఆదియ్య బి. రామారావు ధనరాజ్ పి. రామలింగరాజు బి. టి. ఎల్. ఎన్. చౌదరి జి. వెంకటేశ్వరరావు ఈ పత్రిక ప్రకటనపై సంతకాలు చేశారు.

హైదరాబాద్ క్రికెట్ జట్టు ఆగ్నేయ ఆసియా దేశాల పర్యటన

హైదరాబాదు, మార్చి 26:

హైదరాబాదు క్రికెట్ క్లబ్‌కు చెందిన క్రికెట్ జట్టును ఆగ్నేయ ఆసియా దేశాలలో సుఖాంతపర్యటనకు పంపాలని హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రతిపాదించింది. కేంద్ర విద్య, సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనను ఆమోదించింది.

వచ్చేనెల 3వ తేదీనుండి 25వ తేదీ వరకు ఈ జట్టు మలేసియా, థాయ్‌లాండ్, హాంగ్‌కాంగ్, సింగపూర్ దేశాలలో పర్యటిస్తారు. ఈ జట్టులో 20 మంది సభ్యులు, ఇద్దరు అధికారులు ఉంటారు.

12 అక్షరాల పైందికి పైగా ప్రజలు
1976 నుండి సంవత్సరం వరకు
గుజరాత్ సేవింగ్స్
పథకాలలో సభ్యులయ్యారు...
ఆంధ్రప్రదేశ్‌లో 3 అక్షరాల పైందికి పైగా ప్రజలు 1976 నుండి 1980 ఫిబ్రవరి వరకు గుజరాత్ సేవింగ్స్ పథకాలలో రూ. 400 నుండి రూ. 500 వరకు మదుపు చేశారు....
మీరు మాత్రం ఎందుకు మదుపు చెయ్యకూడదు ?
ఇప్పుడే రూ. 24లు మదుపు చేయండి.
సకాలంలో ఇప్పుడే మీ పేరున లేదా మీ కుటుంబ సభ్యులు పేరున మా మహిళా గ్రూపులో రూ. 24లు మదుపు చేయండి. మరియు 1980 మార్చి నెలలో మొదటి డ్రాలో రు. 1,00,000 లను లేదా వందలాది ఇతర బహుమతులను గెలుచుకోండి.
వేలాదిమంది సభ్యులు రు. 500ం నుండి రు. 10,000ం వరకు గెలుచుకున్నారు. వారిలో కొద్ది మందిని మీరు [illegible]. ఇటీవల రు. 500 నుండి రు. 1,00,000ం వరకు గెలుచుకొన్న వారిలో కూడా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే.
34,00,000 రూపాయలను పైగా గెలుచుకోండి.
ఇప్పుడే త్వరపడండి !
మొదటి డ్రా 1980 మార్చి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించబడింది.
తేది, సమయం మరియు స్థలం త్వరలో ప్రకటించబడతాయి.
ప్రతి 2వ నెల ఒక లక్ష రూపాయల బహుమతి
ఇప్పుడు యింత కొద్దిపాటి సభ్యత్వం ఖాళీలు మాత్రమే మిగిలి వున్నాయి....
ఇంకా ఎక్కువ వివరాలకు వ్రాయండి/సంప్రదించండి/మీ ఏజెంట్లకో లేదా మీకు సమీపంలోని మా బ్రాంచికో లేదా
గుజరాత్ సేవింగ్స్
5—1—753, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, న్యూతాజ్ హోటల్ ఎదుట, హైదరాబాద్—1
టెలిఫోన్ : 57406.
71, చంద్రలోక్ బిల్డింగ్, 111 సరోజినీదేవిరోడ్, కోరమాండల్ ఎదుట, సికింద్రాబాద్—500003
21—165 సికార్ పక్కీసాహెబ్ స్ట్రీట్, కడప—516001.
7—142, ప్రకాష్‌రోడ్, అనంతపూర్.
1—6—5, శాస్త్రిరోడ్, కరీంనగర్, ఆం.ప్ర
46—22—5, అప్పైయిర్స్, స్టేషన్‌రోడ్ విశాఖపట్నం—530016.
కోటవారి బిల్డింగ్, గాంధినగర్, బీసెంట్‌కింద్, విజయవాడ—3, ఆం.ప్ర. టెలిఫోన్ : 42152.
డా. సుబేదార్స్ క్లినిక్, గాంధిచౌక్, నిజామాబాద్.
ఆంధ్రప్రదేశ్‌లో 31 బ్రాంచీలు – భారతదేశ మంతటా శాఖలు గలవు.

avonplast®
Rigid PVC Conduits

with IS : 2509
Mark of quality
For electric wiring
Available in sizes from 16 mm OD to 63 mm OD
Manufactured by:
Avon Industries
E 7/1 Unity Buildings J.C. Road
Bangalore-560 002 Tel: 28329

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్
మంచి కాఫీకి సారవంతమైన రుచికి ఎల్లప్పుడూ నమ్మవచ్చును

గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.
మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చిన రుచి
QBM-6306A TEL1

అస్తమయం

డా॥ నక్కా సూర్యనారాయణమూర్తిగారు
మా సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ నక్కా సూర్యనారాయణ మహాప్రస్థానం తేది 22-3-1980 రాత్రి స్వర్గస్థులైనారని తెలియజేయుటకు మిక్కిలి చింతిస్తున్నాము.
ఈ దుఃఖ సమయములో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా సానుభూతిని తెలియజేయుచున్నాము.
ఇట్లు
డైరెక్టర్లు, పేరంబుదూరు
స్టాఫ్ మరియు కార్మికులు.
శ్రీ రామకృష్ణ పెరంబుదూరు ట్రాన్స్‌పోర్టు లిమిటెడ్
కాకినాడ - 533 001

పక్కని ప్రియ లేకపోతే మా శ్రీవారికి భోజనం సహించదు!

priya
priya
priya

గురువు మంచా లగిన

1980 వ సం. మార్చి 27 గురువారం
శ్రీ రౌద్రినామ సం. చైత్ర శుద్ధ ఏకాదశి వ. 10—33 ఆర్రేవ. 8—24 వర్జ్యం. ఉ. 7—56 ల 9—43కు.
1980 వ సం. మార్చి 28 శుక్రవారం శుద్ధ ద్వాదశి వ. 12—57 మఘ వ. 11—22 వర్జ్యం వ. 9—52 ల 11—40 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకులేయని యెబనరించిన
నరవర యాత్రియు నిజ తన మనంబునయందు
పొరుబలు నని పేయకునిని
నరాయణుమా నరవరు ధర్మపథములెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రౌద్ర నామ సం. చైత్ర శుద్ధ ఏకాదశి
గురువారం

అస్సాం దిగ్బంధం

బెంగాలునుంచి అస్సామ్ కి రవాణా జరగకుండా బెంగాలుకి చెందినవారు కొందరు అడ్డు పడుతున్నారు. వీరిలో కాంగ్రెసు (ఇందిర)వారే అధికంగా ఉన్నారు. దేశంలో వివిధ కులాలమధ్య, వివిధ ప్రాంతాల వారిమధ్య, వివిధ భాషలు మాటలాడే వారి మధ్య ఘర్షణలు వచ్చినప్పుడు అత్యున్నత పదవులలో ఉన్నవారు వాటిని తగ్గించటానికి ప్రయత్నించటం సమంజసంగా ఉంటుంది. రాష్ట్రస్థాయిలో నాయకులుగా చెలామణి అయ్యేవారు పక్షపాతంతో వ్యవహరించటం వేరు. ఇటువంటి వారు తమ ప్రయోజనాలకోసం దేనికయినా సంసిద్ధులు కావచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, ఉన్నత పదవులలో ఉన్నవారు మరి కొంత "స్పందనం" చూపించాలని అనిపిస్తుంది. కీ. శే. లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మదరాసులో హిందీకి వ్యతిరేకంగా కొన్ని అల్లరులు తీవ్రంగా చెలరేగాయి. అప్పుడు శ్రీమతి గాంధీ స్వయంగా మదరాసుకి వచ్చి పేదీలు తగ్గించటానికి ప్రయత్నించారు. ఆమె ప్రధానమంత్రి అయిన తరువాత కూడా ఇదే విధంగా ఎక్కడ ఎక్కువ గొడవగా ఉన్నా అక్కడికి స్వయంగా వెళ్లటం ఒక పద్ధతిగా పెట్టుకున్నారు. ఆమె నయితం కొన్ని సంచలనాలకి దూరంగా ఉండి పోకతప్పలేదు కాని ఇటువంటివి అరుదు. విశాఖ ఉక్కు మిల్లు, తెలంగాణా, ఆంధ్రోద్యమాలు జోరుగా సాగుతున్నప్పుడు ఎవరో కొందరు తప్ప మిగిలిన తెలుగు రాజకీయవాదులు విచారించవలసిన ఔదాస్యాన్ని ప్రదర్శించారని మరొకసారి అనుకోవలసి వస్తోంది. అస్సామ్ సమస్యని గురించి ఇంత తీవ్రంగా ఇందరు ఆలోచించి, మాట్లాడి, తమకి తోచిన విధంగా నడుచుకుంటున్న ఈసందర్భంలో ఈ ఔదాస్యం మరింత వింతగా తోస్తుంది. ఇప్పుడు ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ కూడా ఇంతకి ముందు ప్రదర్శించని వైఖరిని ప్రదర్శిస్తున్నారని అనిపిస్తుంది. ఆమె పార్టీలో కర్రమశిక్షణగా పిలువబడేది అధికంగా ఉంది. ఆమె ఆదేశం కనుక సరయినది వస్తే కాంగ్రెసు (ఇందిర) వారు ప్రస్తుతవు చర్యలని మానుకుని మరో విధంగా ప్రవర్తిస్తారని అనుకోవచ్చు. అస్సామ్ ఒక సరిహద్దు రాష్ట్రం. ఇక్కడ భాష, మతం సమస్యలు రెండూ తీవ్ర రూపం దాలుస్తున్నాయి. అందుచేత ప్రధానమంత్రి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండి ఉండాలి. ఆమె అనుచరులుగా గుర్తింపబడే వారు ఈ పరిస్థితులని అర్థంచేసుకుని దేశం ఎల్లలవద్ద కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలి. బెంగాలునుంచి అస్సామ్‌కి వెళ్లినవారు కొందరు స్థానికులపట్ల కొంత అక్రమంగా నడుచుకుని ఉండవచ్చు. అంతమాత్రాన అస్సామ్‌లో నివసించే బెంగాలీలని హింసించటం అన్యాయం. ఇటువంటి తప్పు జరిగినా బెంగాలులో ఉండేవారు రవాణాకి అడ్డుపడటం మరింత అన్యాయం. ఇటువంటి పనులు దేశ శ్రేయస్సుకే భంగం కలిగించగలవు. ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ, ఆమె పార్టీకి చెందిన ఇతర ప్రముఖులు వెంటనే భారతీయుల మధ్య చెలరేగిన ఈ స్పర్థలని చల్లార్చటానికి గట్టిగా ప్రయత్నించాలి.

ఆంధ్రపత్రిక చీఫ్ రిపోర్టర్ పి. వి. ఆర్. శర్మ కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 26:

ఆంధ్రపత్రిక చీఫ్ రిపోర్టర్ శ్రీ పుల్లాభొట్ల వెంకటరామశర్మ సోమవారం రాత్రి 1.55 గంటలకు ఉస్మానియా ఆసుపత్రిలో స్వర్గస్థులయ్యారని తెలియజేయడానికి విచారిస్తున్నాము. శ్రీ శర్మ వయస్సు 62 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శర్మగారు పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం పాలెం గ్రామంలో జన్మించారు. ఈయన కొంతకాలంగా మూత్రపిండం వ్యాధితో, రక్తపుపోటుతో బాధ పడుతున్నారు.

శర్మగారు ఆంధ్రపత్రికలో 1938 లో చేరారు. ఆయనకు రాజాజీ, పట్టాభి ప్రభృతులనుంచి నేటివరకు వివిధ పార్టీవాయకులతో సన్నిహిత సంబంధం ఉంది. వీరికి ఆధ్యాత్మిక దృష్టి పెంచు. రాష్ట్రంలోని జీర్ణదేవాలయాల ఉద్ధరణపట్ల ఆయన ఎంతో శ్రద్ధచూపారు. శ్రీశైలం, క్షేత్రం ఆలయాల పునరుద్ధరణతోపాటు కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం ఆలయం ఉద్ధరణలోను ఆయనకు సంబంధం ఉంది. ఈయన దేవాలయాల సమితి సంకేమ విధి మంత్రి పత్రికలు కూడ. రాష్ట్రంలోని అనేక చిన్న, పెద్ద దేవాలయాలు ఈయన ప్రోద్బలంతో ఉద్ధరించబడ్డాయి.

శ్రీ శర్మ భౌతికకాయాన్ని ఆసుపత్రినుంచి ఇంటికి తీసుకువచ్చి, హైదరాబాద్ కాలనీలోని శ్మశానవాటికలో అంత్యక్రియాలు జరిపారు.

మరణవార్త వినగానే ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ, వారిల్లాలు శ్రీమతి కామాక్షమ్మ, మంత్రి శ్రీ బి. రామదేవ్, సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి వనజాక్షి, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు, వివిధ పత్రికలకుచెందిన పత్రికా రచయితలు, విలేఖరులు శర్మగారి ఇంటికి వెళ్లి ఆయనకు శ్రద్ధాంజలి సమర్పించారు.

పంపుతూ, శర్మగారి మృతి తమకు దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు. సమర్థుడయిన పత్రికా రచయిత అని శర్మగారికి ఆయన జోహార్లు అర్పించారు.

మంత్రి వెంకట్రామారెడ్డి సంతాపం

శ్రీ శర్మగారిమృతికి విద్యామంత్రి శ్రీభవనం వెంకట్రామారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ పంపిన సందేశంలో ఇలా పేర్కొన్నారు. శర్మగారి మరణవార్తవిని దిగ్భ్రాంతుడ పాటించింది.

సయ్యాను. వార్తలు—ముఖ్యంగా రాజకీయ వార్తల సేకరణలో ఆయనకు ఆయనే సాటి. ఆయన రిపోర్టింగ్ తరహాకు ఒక ప్రత్యేకత ఉంది. ఆయన సహృదయులు. స్నేహశీలురు. ఈయన మరణం పత్రికా లోకానికి తీరని లోటు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

రిపోర్టర్స్ గిల్డ్

శ్రీ శర్మ మృతికి హైదరాబాదు ప్రెస్ రిపోర్టర్స్ గిల్డ్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ శర్మ సీనియర్ జర్నలిస్ట్ అనీ, ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకుముందే సమర్థ రాష్ట్రం ఉంచాలని ఈయన ఈ వృత్తిలో ఉన్నారనీ సంతాప తీర్మానంలో పేర్కొన్నారు. ఈయన జర్నలిజంకు ఎంతో సేవ చేశారనీ, వీరి మృతి తెలుగు జర్నలిజంకు తీరనిలోటు అనీ పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఆంధ్రపత్రిక సిబ్బంది శ్రద్ధాంజలి

ఆంధ్రపత్రిక (హైదరాబాద్) ఎంప్లాయీస్ యూనియన్ ప్రెస్ క్లబ్‌లో శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై, శ్రీ పి. వి. ఆర్. శర్మ పవిత్రాత్మకానికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది. ఆయన ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించింది.

గుత్తి ప్రాంతంపనులకుఆహార ధాన్యాలు: సప్లయ్‌కి విజ్ఞప్తి

గుత్తి, మార్చి 26:

ముఖ్యమంత్రి డా. శ్రీ సంజీవ రెడ్డి ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు శాసనసభ్యులు శ్రీ కె. వెంకటరామయ్య అధ్వర్యంలో పురప్రముఖులు వారికి ఘనమైన స్వాగతమిచ్చారు. నేదుమండితుల ఆశీర్వచనాలతో స్వస్తి వాచకం పలుకగా, వలస సంస్థల వారు పురప్రముఖులు ముఖ్యమంత్రిని పూలమాలలతో సత్కరించారు.

బ్రదర్స్ బంగళాలో ఏర్పాటు చేసిన సమావేశములో పట్టణ కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీమతి డాక్టర్ శకుంతలమ్మ గుత్తి ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రికి వివరిస్తూ ఈ ప్రాంతములో పనికి—ఆహారము పథకం క్రింద చేపట్టవలసిన పూర్తి చేసిన కార్యక్రమాలకు 300 టన్నుల ఆహారధాన్యములు సరఫరా చేయవలసి యున్నదని ఇంకనూ అవసరం జరుపవలసిన కార్యక్రమాలకు 450 టన్నులు అవసరమున్నదన్నారు. వాటిని త్వరలో విడుదల చేయాలని ఆమె కోరారు. గుత్తి చెరువుకు వదలుచున్న నీటి కాలువ తక్కువగా యున్నదని అందువల్ల రైతులు వ్యవసాయ పనులు చేసికొనుటకు అందోళన చెందుతున్నారని అందువల పూర్తి నీటిని సరఫరా చేయవలసిన అవసరమున్నది కూడా ఆమె విజ్ఞప్తి చేశారు.

పనికి ఆహారము పథకము క్రింద కేంద్రము నుండి నిధులు వచ్చిన వెంటనే వాటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. స్థానిక ప్రజల ముఖ్యమంత్రి కలుసుకొని వారి సమస్యలను వెంటనే తీర్చుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట జిల్లాకలెక్టర్ శ్రీ టి. కె. ధివాన్ జాయింటు కలెక్టర్ శ్రీ ఎం. జె. ఆర్. వినాయక్ వున్నారు.

దరిద్రదంపతుల ఆత్మహత్య

కుంభకోణం మార్చి 26

దారిద్ర్యానికి వృద్ధాప్య క్లేశానికి తట్టుకోలేని వృద్ధ దంపతులు పురిపేసికొని ఆత్మహత్య చేసికొన్నారు. దురదృష్టవశాత్తు ఈ విషయం తెలియవలసింది.

నేతజ్ఞత్తికి చెందిన రామానుజం (85సం.) ల్లెల్లమ్మాల్ (80 సం.) లు తమాలు వారు నివసిస్తున్న యింటిలో ప్రక్కనున్న ఉరి తీసికొని వున్నట్లు కనుగొనబడింది. శుక్రవారంనాడు వారి ఇంటి తలుపులు బ్రద్దలు కొట్టి చూడగా ఈ విషాద దృశ్యం కనపడినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్. టి. సి. బస్‌తో మోటార్ సైకిల్ ఢీ: ముగురి దుర్మరణం

హైదరాబాదు, మార్చి 26:

అగిఉన్న ఒక ఆర్. టి. సి. బస్సునుఢీకొనడం వల్ల మోటారు సైకిల్ పై ప్రయాణం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలైనారు. యల్లారెడ్డి వద్ద జరిగిన ఈ దురదృష్టకర సంఘటన వివరాలు తెలియవలసి యున్నదని పోలీసు వర్గాలు తెలిపారు.

శాశ్వత అగ్నిమాపక కేంద్రం: మిర్యాలగూడా ప్రజల విజ్ఞప్తి

మిర్యాలగూడా ఫిబ్రవరి 26:

మిర్యాలగూడా పట్టణంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రం శాశ్వతంగా మిర్యాలగూడలోనే ఏర్పాటు చేయవలసిన కాలంలో మిర్యాలగూడా ప్రాంతాలలో జరుగుతున్న అగ్ని ప్రమాదాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసింది. దీనికి స్థలం అంటూ లేక పోయినందువల్ల స్థానిక గ్రామ పంచాయితీ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడులో ఇది ప్రారంభం అయినది.

జూన్ ఆఖరి వారంలోగా ప్రభుత్వానికి ప్రజలు సకాలం విరాళంగా ఇవ్వని పక్షంలో అగ్నిమాపక కేంద్రం ఇక్కడ నుండి తొలగించబడగలదని అగ్నిమాపక కేంద్రం అధికారులు చెబుతున్నారు. (స్వ.వి)

వేమన సమాధిని యాత్రా కేంద్రంగా తీర్చిదిద్దే యోచన

అనంతపురం, మార్చి 26:

వేమన సమాధిని బాగుచేసి అభివృద్ధిపరచి ఈ సమాధిఉన్న కటారుపల్లి గ్రామాన్ని ఒక యాత్రాకేంద్రంగా తీర్చి దిద్దనికి ముఖ్యమంత్రి డా. సంజీవ రెడ్డి నిశ్చయించారు. ఇందుకు రు. 25 లక్షల నిధి కేటాయించారు.

ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులతో తమ అధ్యక్షతన ఇందుకు ఒక సంఘం ఏర్పాటైందని, 31 న హైదరాబాదులో ఈ సంఘం సమావేశమై కటారుపల్లిలో వేమన సాహిత్య పరిశోధన సంస్థ ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని ఆయన కటారుపల్లి బహిరంగ సభలో ప్రకటించారు. ఈ సంఘం కన్వీనరుగా దేవాదాయశాఖ కమిషనర్ వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి గం 20న కటారుపల్లి సందర్శించారు.



మోటారు సమస్య

(ఈ క్రింది 'మోటారు సమస్య' ఎంపీ హాలందరికీ ఒక వెలరోజులపాటు ఆంధ్రప్రదేశ్ కు సంపుతాము. సౌకర్యాన్నిబట్టి విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లో ఏదో ఒకటి సంపుతాము. ఈ సమస్య పోమ్మ కార్డులపై వ్రాయటమే వ్రాసినంపవలెనా.

కోరు

జనాభా 6000 పెరుగుతుంటుంది. ఇక్కడ లేడీ డాక్టరు సౌకర్యం కల్పించాలి.

బి. ప్రమీల, కీటు, గూడూరుతాలూకా (నెలూరు).

నిగేని

మా వూరికి 3 కి. మీ. దూరంలో కరెంటు ఉంది. వాకకు లేదు.

ఎస్. వెంకటేశ్వరులు, అనిగానిపల్లి, పెద్దపోసు, గుత్తి తాలూకా (అనంతపురం)

కోరుట్ల

మా వూరిలో ఎనితంకి మరుగుదొడ్డి సౌకర్యం లేదు.

ఎ. వాగరాజు, తేర్ శ్రీ సత్యనారాయణ గ్లాస్ వర్క్స్, యం. జి. రోడ్, కోరుట్ల (కరీంనగర్) 505326.

లేఖలు

కేంద్రం అవసరం

ఆర్యా, ఆదిలాబాదు జిల్లాలో సాంకేతిక విద్య టైపురైటింగ్ పరీక్షా కేంద్రాలు మూడున్నాయి. అవి ఆదిలాబాద్, నిర్మల్ సిర్పూర్ కాగజ్‌నగర్. జిల్లా మొత్తములో టైప్ ఇన్‌స్టిట్యూట్లు దాదాపు [20] ఉండగా మంచిర్యాల మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలయిన లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలోనే పది ఇన్‌స్టిట్యూట్లు ఉన్నాయి. వీటిలో ఒక్క మంచిర్యాల పట్టణంలో నే వాలుగున్నాయి. పై ప్రాంతాలనుండి దాదాపు మూడు వందల మంది విద్యార్థులు ఇతర కేంద్రాలకు వెళ్ళి పరీక్షలు వ్రాయవలసి వస్తున్నది. ఇతర కేంద్రాలకు వెళ్ళి పరీక్షలు వ్రాయటంలో విద్యార్థులు—వారిని తీసుకుని వెళ్ళటంలో ఇన్‌స్టిట్యూట్లు వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా స్త్రీలయితే చాలా ఇబ్బంది పడుతున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 97పరీక్షా కేంద్రాలుండగా వాటిలో దెబ్బలుకి పైగా కేంద్రాలు ఆంధ్రప్రాంతంలో ఉన్నాయి. వాటిలో కొన్ని నందం మందికి తక్కువగా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే కేంద్రాలు కూడా ఉన్నాయి. దాదాపు తూడువందలమంది విద్యార్థులకు ఎంతో అనుకూలంగా మా మరెంతో సౌకర్యం గామా ఉన్న మంచిర్యాల పట్టణములో కేంద్రం పెట్టడం ఎంతో అత్యవసరం.

రాష్ట్ర సాంకేతిక శాఖ మరియు దేశీ వైద్య శాఖామాత్యులు శ్రీ టి. హయగ్రీవాచారి గారు తెలంగాణీయులైయుండి కూడా కొన్ని వందల మంది విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న ఈ పట్టణానికి పరీక్షా కేంద్రం మంజూరు కానందుకు నాకే ఎంతో సిగ్గుగా ఉన్నది. శ్రీ ఆచారి గారు ఈ పరీక్షా కేంద్రాల విషయంలో అధికారులతో సత్వరమే చర్చలు జరిపి అవసరమైతే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కేంద్రాలను తోసివేసయినా ఈ పట్టణానికి పరీక్షా కేంద్రం మంజూరు చేయించ వలసినదిగా కోరుతున్నాను. సంఘాలు తమ దృష్టికి తీసుకువస్తేనే ఆలోచిస్తామని కూర్చోకుండా ఎంతో ఆవశ్యకత, అవసరం, ఉన్న ఇటువంటి ప్రాంతాలకు పరీక్షా కేంద్రాలు మంజూరు చేయటంలో గానీ, మరే ఇతర విషయాలలో గానీ తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేకూర్చ వలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సంఘాలు ఎన్నో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని స్థాపించే వైనప్పటికీ కొన్ని రోజుల తరబడి సంఘ ప్రయోజనాలను బోధించినప్పటికీ, అర్థం కాక సహకరించని కొంతమంది దద్దమ్మల వల్ల కొన్ని ప్రాంతాలలో సంఘాలు నిర్వహణలేక, ఏర్పడిన చోట సరిగ్గా పని చేయలేక పోతున్నాయి.

మంత్రిగారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని కొన్ని వందలమంది పరీక్షలకు కూర్చోవటానికి ఎంతో అనుకూలంగాను మరెంతో సౌకర్యంగాను ఉన్న మంచిర్యాల పట్టణానికి పరీక్షా కేంద్రం మంజూరుకై సిఫారసు చేయవలసినదిగా మరియొక సారి విజ్ఞప్తి చేస్తున్నాను. రాబోయే పరీక్షల సమయానికి ఈ పట్టణానికి పరీక్షా కేంద్రం మంజూరు కాగలదని ఆశిద్దాం.

ఎం. హయగ్రీవాచార్య, ప్రిన్సిపాల్
శ్రీ శ్రీనివాస టైప్ ఇన్‌స్టిట్యూట్, మంచిర్యాల— 504208.

పెద్దకంద్ల అహోబిలం రోడ్

మహిళియా, కర్నూలు జిల్లాలోని ఆళ్లగడ్డ తాలూకా కేంద్రమైన ఆళ్లగడ్డకు ఒక మైలు దూరములో ఆళ్లగడ్డ అహోబిలం రోడ్డు మీద వున్న పడకండ్ల నుండి అహోబిలానికి 12 మైళ్ల దూరమున గలరోడ్డు ప్రస్తుతం పనికి ఆహారం పథకంక్రింద మట్టి రోడ్డుగా తయారైంది. పోబులం పల్లె నుండి యాదవాడకు, ఆర్. కృష్ణాపురం నుండి కొండమారుపల్లెకు సుమారు 3 మైళ్ల మెటల్ రోడ్డుకు కూడ ఎస్టిమేట్లు శాంక్షన్‌అయినాయి. పని ప్రారంభమైనది. కాని మిగతా 9 మైళ్లు ఏ కారణం వల్లనో మెటల్ రోడ్డు వేయుటకు జిల్లా పరిషత్తు వారు పూనుకోలేదు. రోడ్డు సౌకర్యం ఏ మాత్రం లేని 5 గ్రామాలు [పోబులం పల్లి, యాదవాడ, కొండమాయపల్లె, బాచేపల్లి, ఎర్రగుట్టలనే మ గాలి తాండా] కు ఈ రోడ్డు ద్వారా రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. వీటిజనాభా 6 వేలు. ఇంకా 8 గ్రామాలకు ఆళ్లగడ్డ పట్టణానికి దగ్గర రస్తా అవుతుంది. వీటి జనాభా 10 వేలు. ఈ రోడ్డు అహోబిలం, రామతీర్థం క్షేత్రాల మీదుగా వెళ్లుతుంది. అహోబిలం చరిత్రాత్మకమైన క్షేత్రం. రామ తీర్థానికి కూడ జని, ఆదివారాలలో వందలాది యాత్రికులు బండ్ల మీద కాలినడకన వస్తూ వుంటారు. కడప జిల్లా నుండి అహోబిలం వచ్చే యాత్రికులు పై రెండు క్షేత్రాలను దర్శించడానికి ఆళ్లగడ్డ చుట్టి రానవసరం లేదు. అహోబిలం, బాచేపల్లి గ్రామాలలో సుమారు 1500 ఎకరాలు సాగయ్యే పటం వారి చెర్వు నిర్మాణం పూర్తి అయినందున అడవంగా వండే పరి, వేరుశనగ, వంటలి రవాణాకు, ఆర్. కృష్ణాపురం మర్రి ల్లె, యాదవాడ గ్రామాలలో సుమారు 100 బావుల క్రింద సాగయ్యే నిమ్మ తోటల నిమ్మకాయల రవాణాకు, సుమారు 20 గ్రామాలుండి [illegible] దుకూరు వంద్యాల, కేంద్రాలకు [illegible] ఈ రోడ్డు ద్వారా రైతులకు [illegible] సౌకర్యం ఏర్పడుతుంది. ఇప్పటికే ఈ రోడ్డు తాలూకాలో చాలా ముఖ్యమైనది. బస్సురూటు ఆయితే మంచి ట్రాఫిక్ రోడ్డుగా మారి ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుంది.

పోచన రామిరెడ్డి, వోబులంపల్లె [కర్నూలు]

ఎవరు దిక్కు ?

ఆర్యా ! నాగిరెడ్డిపల్లె ఎగువ కాల్వ మరమత్తులు చేయుటకు సెప్టెంబరు 79 లో పత్రికలపుడు జారీచేయబడినవి. ఈ కాల్వ క్రింద పరిపైరు నీరులేక ఎండిపోయి, పశువులమేతకు ఒక్కొక్క యకరం రు 50 లు చొప్పున అమ్ముకొన్నారు. రాజంపేట పంచాయితి సమితి అధికార్ల అలక్ష్యమే ప్రధాన కారణము. కరువు పనుల క్రింద పనిని ప్రారంభించి 30 రోజులలో పూర్తి చేయవలసిన పనిని 200 రోజులయినప్పటికి పనిని ప్రారంభించక, పంటపొలము పాడైనది. జాబులు వ్రాస్తే జవాబులేదు, పిటిషనులు పెట్టితే పలకరు, ఇకరైతుల లవస్థలు విని సహాయము చేయు పెద్దలు ఎవ్వరులేరా ! అనిపించుచున్నది. కంట్రాక్టులు, అధికార్ల అలక్ష్యమువల్ల జరిగిన నష్ట వివరము :

1. యకరం పొలము సేద్యపుఖర్చు:.300
1. యకరపొలము పంటరాబడి రు.1300

మొత్తము రు. 1600

పెట్టిన ఖర్చులు, వచ్చుపంట ప్రతి యకరమునకు రు. 1600 లా నష్టము, తద్వారముగా సుమారు 3,25000 వరకు నష్టము వాటిల్లినది. 1979 మే నెల తుపానుతో దెబ్బ తిన్నకుటుంబములకు పరిహారము ఆడిగితే పందొమ్మిదిమంది మందలించి వెళ్లినారు మండలాధికారులు. ఇా రోజు 200 యకరముల వరి మాగాణి పంట నష్టము రైతులకు కాని రవుతులకుకాదు. విజ్ఞప్తులు పంపి లాభములేని పరిస్థితి ఏర్పడి పొలము మాత్రము ఎండిపోయినది. ఇక ఇక మాకు దిక్కు దేవుడే !

రామచంద్రారెడ్డి గుండు, సీనియర్ టైపిస్టు, ప్రెసిడెంటు, రాయలసీమ హరిజన గిరిజన ఇతర బలహీనవర్గాల సంక్షేమ ప్రజాసమితి [కడప], డి. ఎస్. పి. రోడ్, నంద్యాల [కర్నూలు]

వ్యాపార విజ్ఞానము

ఆర్యా ! ఆంధ్రపత్రికఆదివారంప్రత్యేక అనుబంధములో వ్యాపార విజ్ఞానము అనే శీర్షికతో ప్రాయబడుతున్న వ్యాసాలు మాకు చాల ఆసక్తికరంగాను ఉపయోగకరంగాను ఉన్నవి. ఈ శీర్షికను రాస్తున్న శ్రీ మండపాక శ్రీరామమూర్తిగారికి నాబిలి నరదనలు, ఇటువంటి వ్యాసమాలు ఇంకా వ్రాసి మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాను.

దేవరకొండ భాస్కరం, ఎ. ఎమ్. ఎ. ఎల్. కాలేజి, అనకాపల్లి [విశాఖ]

ప్రశ్నలు

ఆర్యా ! అరవతరగతి ఇంగ్లీషు రీడరులో ఆయా క్రింది మార్పులు చేయవలసియున్నది. ప్రశ్న పత్రములు తయారు చేయువారు కూడ ఆయా తప్పులను సవరించుటలేదు.

1. శెనన్11 డిస్టర్బిఅన్ ట్రీ పాటము చివర నంబరులో "పెస్సిమిస్టియన్ బదులు జార్జి అని వ్రాసితిరి. 2. శెనన్ 13 పైగర్ హంట్‌పాటములో మోహన్ అనే పేరనలే లేదు. కాని ఆ పాటము క్రింద ఆయా తెలిసిన ప్రశ్నలలో మోహన్ అని యున్నచోట ప్రభు లేదా ప్రభాకర్‌అని సవరణ జేయవలసియున్నది. 1, 2, 4, 5, 7, 1, 2 ప్రశ్నలు మార్చు జేయవలయును.

లేత మనసు, లేత వయస్సుగల విద్యార్థులు ఆయా సవరణలు చేసుకొని, ఒకవేళ సవరణ జేసుకొనినను ప్రశ్న పత్రములు తయారు చేయువారు ఆయా తప్పులనటులనే యున్నంగిన విద్యార్థులు బాధపడుచున్నారు

కావున పదరు డిపార్టుమెంటు అధికారులు శ్రద్ధగైకొని తగు విధముగా సవరణ జేయుంద గోరెదను.

జి. కె. వీరాంజనేయశర్మ, సెకండరీగ్రేడ్, అసిస్టెంట్ జిల్లా పరిషత్పాఠశాల, అప్పంపేట [గుంటూరు] 522409

విదేశీయుల రాజకీయాలు

ఆర్యా, చైనా దురాక్రమణ రోజుల్లో దలైలామా భారత దేశానికి వచ్చినప్పుడు అతడు భారత దేశంలో ఉండరాదని, ఆ దేశపు రాజకీయాలు నడిపిస్తాడేమోనని ఎంతో మంది ఆందోళన వెలిబుచ్చారు.

కాని మన విధానాలు మనిషికొక రీతిగా ఉంటాయని ఇటీవలి సంఘటనలు బుజువు చేస్తున్నాయి. కొంతకాలం క్రిందట 'వాంటెడ్ డెడ్ ఆర్ ఎలైవ్—షాఆఫ్‌ఇరాన్' అని ఆయన పోటోగల పోస్టర్లు జంట నగరాల్లో అంటించబడ్డాయి. తరువాత ఇరానీ విద్యార్థులు అసెంబ్లీ ముందు "షాని అమెరికా తక్షణమే ఇరాన్‌కి అప్పగించాలి" అంటూ నిరాహారదీక్షలు చేసారు. [అది మన దేశ సమస్యా?] ఇటీవల జిమ్మీ కార్టర్ బొమ్మతో పోలీసు బలగంతో హైదరాబాద్‌లో ప్రదర్శన చేసారు?

అసలీ ఇరానీ విద్యార్థుల స్థితి ఎటువంటిది? సంపూర్ణ పౌరసత్వం లభించిందా? లేకపోతే విదేశీయులు తమ దేశరాజకీయాలు మన దేశంలో కొనసాగించవచ్చా? హోంశాఖ విద్రత పోతోందా? లేక హోమింగారి స్వజాతి అభిమానమా? దయ్యాలు అప్పనిస్తాన్‌లో ఉంటే గొడవ చేస్తాము కాని మన దేశంలో ఎవరేమి చేసినా మనకక్కర్లేదా? ఇకనైనా మనప్రభుత్వం మేలుకొని విదేశీయుల్ని అదుపులో పెట్టాలి.

బి. మణికుమారి, 1—8—66, బిక్కుయల్లి, హైదరాబాద్.

వినోదం

27-3-80 గురువారం
శ సం. 1902 చైత్రం — 7

మేషం: సాహిత్య కరంగంలో వారవ ఏర్పడగలదు. మీ కృషి రాణించే దినం. ప్రయాసం. ద్వారా కార్యసాధన చేయుగలరు. వ్యాపార వ్యవసాయానుకూలత గల దినం.

వృషభం: నూతన వ్యవహారాలు బాగా ఉంటాయి. శుభకార్యాలోచన లుండగలవు. మీ ప్రయత్నంలోనే లేకపోతే ద్రవ్యదాయం సంభవించగల దినం.

మిథునం: చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోతాయి. వ్యతిరేకమైన వార్తలు వినగలరు. ఒకవేళ మీ వస్తువులు పోయే అవకాశమున్నది. వ్యయం కూడా గల దినం.

కర్కాటకం: మిత్ర సహాయం ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది. ఆదాయలోపం లేదు. చాలామందికి లభితకళ అనుకూలత సంభవించగల దినం.

సింహం: మీ ఆలోచనలకు అంతరాయం కుండగలదు. మీకు కార్యానుకూలత లోపిస్తుంది. అనానుకూలమైనవి, ఎగుడు దిగుడు పరిస్థితులుండగలవు.

కన్య: మానసికంగా బాగుండదు. వాహన ప్రమాదమో, జంతువుల మూలంగా ప్రమాదమో సంభవించగలదు. మిత్ర సహాయం అశించే దినం గాదు.

తుల: గౌరవం అతిశయించే దినం. వ్యాపార లోపముండదు. అధికారుల మూలాన యిబ్బంది రాగలదు. మీ కార్యక్రమాలకు అంతరాయముండగలదు. మీ కృషి రాణించటం కష్టం.

వృశ్చికం: నూతన విషయాలు తెలిసికగలరు. వ్యాపారంలో ఏదో పొరపాటువారులకు కనిపించగలదు. అధికారుల మూలాన యిబ్బందులుండగలవు. మిత్రులతో ఘర్షణ పనికిరాదు.

ధనుస్సు: మీ తాలూకు వస్తువులు పోవచ్చు. వ్యాపారంలో తికమక లుండగలవు. ఆయినవారి సలహాలు పాటించటం మేలు. శుభకార్యాన్ని గూర్చిన ఆలోచనలు, వృత్తిలో మేలు గల దినం.

మకరం: సాహిత్య వ్యవహారాలు బాగుంటాయి. సినిమారిపోర్టోహృదుతుంది. ముందుగా తలంచిన పనులు సక్రమంగా నెరవేరే మార్గం లేదు. ఆరోగ్య లోపం రాదు. స్వల్పాదాయం గల దినం.

కుంభం: దినసరి శ్రేయం. మీ ఆలోచనలు ఉద్యోగ వృత్తులలో ఫలించగలవు. నూతన విషయాలు ఆసుకోకుండా మీకు లభదాయకమైనవి తెలిసికగలరు. సభా గౌరవం, సంఘంలో మంచి పేరు లభించగల దినం.

మీనం: మీరే ప

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో నియామకాలపై అసెంబ్లీలో ఆందోళన

కేంద్రానికి వివరించగలనని విద్యామంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26:

హైదరాబాదు కేంద్ర విశ్వ విద్యాలయంలో జరుగుతున్న నియామకాలపట్ల బుధవారంనాడు శాసనసభలో పలువురు అధికారపక్ష, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచారు.

హైదరాబాదు కేంద్ర విశ్వ విద్యాలయంలో ఉపాధ్యాయ నియామకంలో జరుగుతున్నజాప్యాన్ని గూర్చి శ్రీయుతులు జి. లచ్చన్న, ఇ. సుబ్బారావు, ఎస్. నరసింహారెడ్డి, బి. నారాయణస్వామి, పి. హెచ్. విఠల్‌రెడ్డి, ఎ. ఈశ్వరరెడ్డి, కె. నరసింహారెడ్డి, ఎస్. పోచయ్య, ముహమ్మద్ అమానుల్లాఖాన్, ఎం. వేంకటేశ్, వి. శ్రీనివాసరావు, పి. జనార్దనరెడ్డి, పి. గోవర్ధనరెడ్డి సభా నిబంధనలలోని 329 వ నిబంధనక్రింద ఈ విషయాన్ని ప్రస్తావించారు.

ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకై ఆరు సూత్రాల పథకం ఆధ్వర్యంలో ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పబడిందనీ, కనుక ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్రానికి చెందిన వారికే నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలనీ, ముఖ్యంగా ఉపాధ్యాయుని గూడా ఆరు తగరిగిన ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారినే నియమించాలని పలువురు సభ్యులు కోరారు.

ఈ విషయమై విద్యా శాఖామంత్రి శ్రీ భవనం వెంకట్రాం ఒక ప్రకటనచేస్తూ, సభ్యులు తెలిబుచ్చిన అభిప్రాయాలను రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, కేంద్ర విద్యాశాఖ మంత్రికి ఏప్రిల్‌నెలలో తెలియజేసి, తగిన న్యాయం జరిగేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

ఆరు సూత్రాల పథకంలో ఒక భాగంగా ఈ విశ్వ విద్యాలయం ఏర్పాటైందనీ, కేవలం ఆంధ్రులకే ఉద్యోగావకాశాలు పద్ధతిని వారు ఈ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయలేదని మంత్రి అంటూ, ఆంధ్రులకు ఎక్కువగా ఉపయోగపడాలని కోరడం న్యాయమని ఆయన అన్నారు.

గత ఏడాది జూన్ 15 వ తేదీన తాము విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియమించగా, ఆ విశ్వవిద్యాలయంలోని బోధన సిబ్బందిలో 31 మంది ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారు, 16 మంది ఇతర దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారు, 33 మంది ఇతరులు ఉన్నారని చెప్పారని మంత్రి చెప్పారు.

అదేవిధంగా బోధనేతర సిబ్బంది 339 మందిలో ఈ రాష్ట్రానికి చెందినవారు 282 మంది, దక్షిణాది రాష్ట్రాలవారు 22 మంది, ఇతరులు 26 మంది ఉన్నారని ఉపాధ్యక్షులు తెలిపినట్లు మంత్రి చెప్పారు.

విద్యార్థులలో 220 మందిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు 188, దక్షిణాది రాష్ట్రాల వారు 21 మంది, ఇతరులు 11 మంది ఉన్నట్లు ఉపాధ్యక్షులు చెప్పినట్లు మంత్రి వివరించారు.

ఈ విశ్వ విద్యాలయం తాత్కాలిక ఉపాధ్యక్షులుగా శ్రీ కుమార్ పని చేస్తున్నారనీ, ఉపాధ్యక్షున్ని రాష్ట్రపతి నియమించవలసి ఉన్నదని శ్రీ వెంకట్రాం చెప్పారు. సభ్యుల అభిప్రాయాలతో ప్రభుత్వం ఏకీభవిస్తోందనీ, అయితే ఉపాధ్యక్షుణ్ణి ఈ రాష్ట్రానికి చెందినవారినే నియమించాలని పట్టుపట్టడం న్యాయంకాదని మంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ పి. జనార్దనరెడ్డి మాట్లాడుతూ, ఈ విశ్వ విద్యాలయంలో నిధులు దుబారా అవుతున్నాయనీ, గత 11 నెలలుగా ఉపాధ్యక్షులులేరనీ, పరిపాలనస్తంభించిపోయిందనీ, ఉపాధ్యక్షుని నియమించే బాధ్యతలకి ఈ రాష్ట్రానికి చెందిన వారి పేరు లేదనీ, ఇక్కడివారికే ఉపాధ్యక్షునిగా నియమించాలని ప్రధానమంత్రిని కోరడం జరిగిందనీ, ఈ విషయాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈ విశ్వవిద్యాలయంలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వారినే ఉపాధ్యక్షునిగా నియమించడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలనీ ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అల్లరి కూడా ఉందని శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు.

ఈ రాష్ట్రానికి చెందినవారినే ఉపాధ్యక్షునిగా నియమించి, విశ్వ విద్యాలయం సక్రమంగా పనిచేసే ఏర్పాట్లు చెయ్యాలని శ్రీ ఎం. వేంకటేశ్ కోరారు.

నిధులు దుర్వినియోగం అవుతున్నాయని శ్రీ పి. హెచ్. విఠల్‌రెడ్డి ఆరోపించారు.

సెమెస్టర్లు జరుగుతున్నాయనీ, ఉపాధ్యక్షుని త్వరలోనే రాష్ట్రపతి నియమించగలదని ఆశిస్తున్నారని విద్యామంత్రి అన్నారు.

ఇతర రాష్ట్రాలలోని కేంద్ర విశ్వ విద్యాలయాలలో ఆ రాష్ట్రాలకు చెందినవారు ఎక్కువగా ఉంటే ఇక్కడ కూడా అలా ఉండేలా ప్రయత్నించగలమని మంత్రి చెప్పారు.

ఉపాధ్యక్షునిగా ఆంధ్రవారినే ఎంపికచేయాలని రాష్ట్రపతికి సూచించే అధికారం లేదని శ్రీ వెంకట్రాం అన్నారు.

దీనికి శ్రీ లచ్చన్న అభ్యంతరం తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న విద్యావేత్తలను వదిలి పెట్టి బయటివారిని నియమించడం న్యాయం కాదనీ, ఉపాధ్యక్షుని గూర్చి విద్యామంత్రి రాష్ట్రపతిని కలిసి సంప్రదించాలని శ్రీ పాలడుగు వెంకటరావు కోరారు.

ఈ విశ్వ విద్యాలయం ఆరు సూత్రాల పథకంక్రింద ఏర్పడినప్పటికీ, దీని కొక ప్రత్యేకత ఉన్నదనీ, కనుక నియామకాల విషయంలో కేంద్రంతో చర్చించే అధికారం ఈ ప్రభుత్వానికి ఉన్నదని సభ్యులు చెబుతున్నారని సభాపతి శ్రీ దివి కొండయ్యచౌదరి విద్యా మంత్రికి తెలియజేశారు.

బోగస్ సర్టిఫికేట్లు జారీచేసే వారిపైకఠినచర్యలు:మంత్రిహామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26:

విద్యాశాఖ అధికారులతో కూడా తాము సంప్రదించి బోగస్ సరి ఫికేట్లు జారీచేసే వారిపై కఠిన చర్యలు తీసుకొనగలమని కార్మిక, ఉపాధి కల్పనశాఖా మంత్రి శ్రీ జి. వెంకటస్వామి బుధవారం శాసనసభలో హామీ ఇచ్చారు.

శ్రీయుతులు ఎన్. ఎస్. ఎన్. రెడ్డి, ఎం. వెంకయ్యనాయుడు విశాఖపట్నంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో దొంగ సరి ఫికేట్లు దాఖలుచేసి కొందరు విద్యార్థులు చేరిన విషయమై ప్రశ్నోత్తరాల సమయంలో ఒక స్వల్ప వ్యవధి ప్రశ్న అడిగి నప్పుడు మంత్రి సమాధానాలు, సభ్యుల వ్యాఖ్యలలో అనేక చమత్కారాలు దొర్లాయి.

ఒక సందర్భంలో మంత్రి శ్రీ వెంకటస్వామి అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ, "నాకు తెలుసు అధ్యక్షా" అని ఏదో చెప్పబోగా "నా కేమీ తెలుసండి అని సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి అనగానే సభ్యులు పెద్దపెటున నవ్వారు.

ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖపట్నంలోని పారిశ్రామిక శిక్షణా సంస్థలో 1979 ఆగస్ట్ సెప్టెంబర్‌లో 16 మంది అభ్యర్థులు దొంగ ఎస్. ఎస్. సి. సర్టిఫికేట్ మార్కుల జాబితాలు దాఖలు చేసి ప్రవేశం పొందారన్నారు.

ఈ 16 మందికి ఒక అభ్యర్థిని ఆతని కోరికపైనే సంస్థనుండి సంపివేయడం జరిగిందనీ, మిగిలిన 15 మందికి సంస్థ ప్రిన్సిపాల్ సంజాయిషీ నోటీసులు జారీ చేశారనీ, నిర్ణీత గడువులోగా వారు వాటికి సమాధానం ఇవ్వలేకపోయినందున వారందరినీ కూడా సంస్థనుండి తీసివేయడం జరిగిందని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

సరి ఫికేట్లు విషయమై తమ శాఖ పరిశీలన జరుపుతోందనీ, బోగస్ సరి ఫికేట్లు నివారణకు ఏమి చేయాలో సభ్యులు సూచించాలని మంత్రి కోరారు.

బోగస్ సరి ఫికేటు జారీచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ జి. లచ్చన్న కోరగా, తప్పకుండా తీసుకొంటామని మంత్రి హామీ ఇచ్చారు.

బోగస్ సరి ఫికేట్ల దాఖలు చేసినవారిపై చర్యలు తీసుకొంటున్నారనీ, అయితే అటువంటి సరి ఫికేట్లు జారీచేసేవారిపై ఏమి చర్యలు తీసుకొంటారని శ్రీ ఎం. వెంకయ్యనాయుడు మంత్రిని ప్రశ్నించారు.

బోగస్ సరి ఫికేట్ల జారీ కుంభకోణంలో జరుగుతోందనీ, ఈ విషయాన్ని పోలీసులకు అప్పగించి పరిశీలన చేయించాలని శ్రీ కె. గోవిందరావు కోరగా మంత్రి తప్పకుండా తీసుకొంటామన్నారు.

ఈ దొంగ సరి ఫికేట్లు ఎవరు ఇచ్చారని శ్రీ పూల సుబ్బయ్య గుచ్చి గుచ్చి అడిగారు.

సరి ఫికేట్లు విద్యాశాఖనుంచి వస్తాయిని శ్రీ వెంకటస్వామి అన్నారు.

మంత్రి శ్రీ వెంకటస్వామి మొదట నుండి చివరి వరకు సభలో కూర్చొన్న విద్యాశాఖామంత్రి శ్రీ భవనం వెంకట్రాం లేచి, దొంగ సరి ఫికేట్లు దొంగతనం చేసేవారినుండి వస్తాయన్నారు.

ఈ దశలో శ్రీ ఎస్. ఎస్. ఎన్. రెడ్డి లేచి కార్మికశాఖామంత్రి చేసిన వ్యాఖ్యను ప్రస్తావిస్తూ, అయితే విద్యాశాఖామంత్రిపై చర్య తీసుకోరా అని అడిగారు. ఈ ఏడాది 3 వేల బోగస్ సరి ఫికేట్లు స్వాధీనమైనవి, స్పెషల్ బ్రాంచి పోలీసులకు ఈ వ్యవహారం అప్పగించి దోషులపై చర్య తీసుకోవాలని కోరారు.

అసలు దొంగను పట్టుకొన్నారా అని శ్రీ రాఘవరెడ్డి అడిగారు.

దొంగను పట్టుకొంటే ఈ ప్రశ్నేరాదని సభాపతి శ్రీ దివికొండయ్యచౌదరి సవ్వుతూ అన్నారు.

అంతవరకు ఈ విషయమై ఏమి పరిశోధన జరిపారు, ఏమి చర్యలు ప్రభుత్వం తీసుకొన్నది అని శ్రీ లచ్చన్న అడిగారు.

ఈ వ్యవహారం చాలా సంవత్సరాలనుండి జరుగుతోందనీ, ఇది విద్యాశాఖకు సంబంధించినది గనుక ఆ శాఖ అధికారులతో చర్చలు జరిపి, దొంగసరి ఫికేట్లు జారీ చేసే వారిపై చర్యలు తీసుకొనగలమని మంత్రి శ్రీ వెంకటస్వామి హామీ ఇచ్చారు.

వెంటనే విద్యామంత్రి శ్రీ వెంకట్రాం లేచి, విద్యాశాఖకు సంబంధం వుంది అనకండి, సంప్రదించి చర్యలు తీసుకొంటాము అనండి అని కార్మిక శాఖామంత్రిని ఉద్దేశించి అంటూ కూర్చొన్నారు.

బెంగాల్ ప్రభుత్వం బర్తరఫ్‌కే అస్సాం దిగ్బంధం: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26:

శాంతిభద్రతల పరిస్థితి భంగము కలిగించి పక్కనున్న బెంగాల్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేందుకే ఇం. కాం. వారు అస్సాం దిగ్బంధం ఉద్యమాన్ని ప్రారంభించారని సి. పి. ఎం. సభ్యుడు శ్రీ సోమనాథ్ ఛటర్జీ, సి. పి. ఐ. సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్త మంగళవారం లోక్‌సభలో తీవ్రంగా విమర్శించారు.

9 ఇం. కాం. యేతర రాష్ట్ర అసెంబ్లీల రద్దు కు అమోదాన్ని తెల్పే తీర్మానంపై లోక్‌సభ మంగళవారం సంపూర్ణంగా చర్చ జరిపింది. నేడు కూడా చర్చ కొనసాగింది.

అసెంబ్లీల రద్దు చేయడంలో ఎమర్జెన్సీ ప్రతిబింబించిందని ప్రతిపక్షవారు విమర్శించగా, దేశీయాంగమంత్రి శ్రీ జైసింగ్ సింగ్ అసెంబ్లీల రద్దును సమర్థించారు. లోక్‌సభ ఎన్నికలలో ఆ రాష్ట్రాల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటువేశారని, గనుక ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఆ రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

వాకౌట్

అస్సాం దిగ్బంధంవల్ల ఏర్పడిన పరిస్థితి వంటి ముఖ్యమైన విషయాలను తెలపడాన్ని ప్రభుత్వం చేసిన ప్రయత్నం ప్రతిపక్షం వారంతా లోక్‌సభ నుండి వాకౌట్ జరిపారు.

ఈ సందర్భంగా వారికి, సభాపతికి మధ్య 20 నిముషాల సేపు వాదోపవాదాలు జరిగాయి. ఇం. కాం. వారు అడు తగలడంతో కొంత గందరగోళం జరిగింది.

ఇది యిలా వుండగా ఉత్తరబెంగాల్‌లో మూడు చోట్ల అస్సాంకు జరిగే సరుకుల రవాణాను అడ్డుకోడానికి ప్రయత్నించిన (ఇం. కాం.) యువజన, విద్యార్థి విభాగాల వారిపై పోలీసులు లాఠీ దాడి జరిపారు. 10 మంది మహిళలతో సహా 100 మంది ప్రదర్శకులను అరెస్టు చేశారు.

అస్సాం దిగ్బంధం అందరు కొనసాగిస్తుందని, ఆందోళనను ఉపసంహరించుకునే ప్రశ్నేలేదని సి. పి. ఎం. ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇప్పటి వరకు 172 మంది వలంటీర్లను అరెస్టు చేశారని ఆయన చెప్పారు.

బస్సు హెచ్చరిక

ఉత్తర బెంగాల్‌నుండి అస్సాంకు రోడ్డు, రైలు సూర్గాల రవాణాకు ఎలాంటి విఘాతం కలిగించినా తమ ప్రభుత్వం సహించదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు హెచ్చరించారు.

కాంగ్రెసు (యు) - 2 కమ్యూనిస్టు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు

బెంగళూరు, మార్చి 26:

తొమ్మిది రాష్ట్రాలలో అసెంబ్లీలకు జరిగే ఎన్నికల సందర్భంగా తమ పార్టీకి, ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు మధ్య సీట్ల సర్దుబాటు జరుగుతాయని కాంగ్రెస్ (యు) అధ్యక్షుడు శ్రీ దేవరాజ అర్సు చెప్పారు. ఈ మేరకు ఒక అవగాహన కుదిరినట్లు ఆయన విలేకరులకు తెలియారు.

ఢిల్లీలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులతో తాము చర్చలు జరిపామని, కేంద్రమంత్రి కార్యక్రమంపై కూడా అవగాహన కుదిరిందని శ్రీ అర్సు అన్నారు. మొదట నుండి బడిన కులాలు, తెగలకు రిజర్వేషన్లు, గ్రామీణ రుణ భారం మాఫీ, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, గ్రామీణులకు ఉపాధి గ్యారంటీ పథకం— అంగీకృత కార్యక్రమంలోని కొన్ని అంశాలని ఆయన వివరించారు.

ఇది ఇలా వుండగా అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను ఎంపికచేసే కార్యక్రమం అయిదవ జాబితాగా అధికారికంగా విడుదలచేసింది. పంపిణీ కార్యక్రమంపై పార్టీ రాష్ట్ర విభాగాలను కోరి ఎ. ఐ. సి. సి. (యు) ప్రధాన కార్యదర్శి శ్రీ బంకా బిహారీదాస్ ఢిల్లీలోని విలేకరులకు చెప్పారు.

పార్టీ కార్యవర్గం ఇచ్చిన అదేశిక సూత్రాల ప్రకారం ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, లోక్‌సభ ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవాలని కూడా రాష్ట్ర విభాగాలను కోరినట్లు ఆయన తెలిపారు. ద్వంద్వ సభ్యత సమస్య పరిష్కారమైతే జనతాపార్టీతోకూడా ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవలసిందిగా కాంగ్రెస్ (యు) నాయకత్వం రాష్ట్ర విభాగాలను కోరింది.

కర్ణాటకలో జనతాపార్టీకి పెద్ద అఘాతం

బెంగుళూరు, మార్చి 26:

కర్ణాటకలో జనతాపార్టీకి గట్టి దెబ్బ తగిలింది. బిజాపూర్ జిల్లాకు చెందిన ఆరుగురు శాసనసభ్యులు పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్(ఐ)లో చేరారు. ఇందులో అయిదుగురు అసెంబ్లీ సభ్యులు, ఒకరు శాసనమండలి సభ్యుడు.

వీరి పిరాయింపుతో 225 మందిసభ్యులుగల రాష్ట్ర అసెంబ్లీలో జనతాపార్టీ బలం 21 కి తగ్గింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మార్చి 26:

మార్కెటింగ్ డైరెక్టరు వెలువరించిన తెలంగాణా ప్రాంతంలోని వ్యవసాయోత్పత్తుల ధరలు :

హైదరాబాద్ బియ్యం		
స్వర్ణాలు		
సుందరకాం కిలిది (పా)	రూ.	256.00
రెండవరకం	రూ.	242.00
మూడవరకం (కో)	రూ.	230.00
రెండవరకం	రూ.	232.00
మూడవరకం మసూరి (పా)	రూ.	240.00
(కో)		220.00
మొదటిరకం అక్కులు (పా)		190.00
మొదటిరకం (కో)	రూ.	180.00
శనగలు	రూ.	240.00
ఉలవలు	రూ.	105.00
గోధుమలు		
బన్సీ	రూ.	220.00
జొన్నలు		
తెల్లవి—	రూ.	135.00
పచ్చవి	రూ.	98.00
మొక్క జొన్న	రూ.	120.00
అముదాలు	రూ.	262.00
రాగులు	రూ.	100.00
నువ్వులు—	రూ.	95.00
నింతవండు	రూ.	670.00
పసుపుకొమ్ములు పొట్టిరకం		335.00
ఎల్లిపాయలు	రూ.	50.00
ధనియాలు	రూ.	370.00
బెల్లం:		
గాజులపల్లిగూడెం రకం	రూ	310.00
విజాలాలమండి కూరగాయలు		
వంకాయలు	రూ.	6.50
టమోటాలు	రూ.	3.00
పచ్చిమిర్చి	రూ.	15.50

కృష్ణాజిల్లాలో బస్సు ప్రమాదం: ఆరుగురు మృతి

విజయవాడ, మార్చి 26

కృష్ణా జిల్లా కంచికచెర వద్ద పెరికల కృష్ణలో నిలబడివున్న లారీని ఒక బస్సు ఢీకొనడం వల్ల ఆరుగురు మరణించారు. 30 మంది గాయపడ్డారు.

అడ్డలోడ్డునుంచి తిరకు నడుస్తున్న ఈ ప్రయాణీకుల బస్సుకు పర్మిట్ కూడా లేదని కృష్ణా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ చెప్పారు. డ్రైవరు పోలీసులకు లొంగిపోయాడు.

ఎనిమిదుగురు ఆరుగురూ చేరి అమరవరం గ్రామానికి చెందినవారే.

దేవాలయాల జీర్ణోద్ధరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26:

అధీన పరిధిలో ఉన్న దేవాలయాల జీర్ణోద్ధరణకు ఈ ఏడాది రూ. 18 టి 27 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేయ దలచినట్లు తమశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ దేవాదాయ శాఖామంత్రి శ్రీ పి. వి. గౌదరి తెలియ జేశారు. నిరుడు ఇందుకు రు. 60 లక్షలు మాత్రమే ఖర్చు చేశారన్నారు.

భద్రాచలంలో చిత్రకూటం మరమ్మతుకు రూ. 6 లక్షలు, శ్రీశైలం దేవాలయ శిఖరాల బంగారు పూతకు 3న్నర కిలోల బంగారం ఇవ్వడం జరిగిందనీ మంత్రి చెప్పారు

తిరుపతి దేవస్థానం సర్వశ్రేయోనిధికి రు. 75 లక్షలు ఇచ్చిందన్నారు. చేనుల వాడ దేవాలయం ఆదాయం పెరుగుతోందని, అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సత్రాలు వగైరా నిర్మించడానికి కృషి జరుగుతోందన్నారు. ఈ దేవాలయ ఆదాయం, 45 లక్షలు దాకా ఉంటుందన్నారు.

15 జిల్లాలలో దేవాలయాలకు చెందిన భూములు 25 వేలఎకరాలు దాకా ఉన్నాయనీ, చిన్న మధ్య తరహా రైతులు 1974 నుంచి అనుభవిస్తున్న వాటిని వేలంచేసే ఆలోచన లేదని చెప్పారు ఆ భూముల మార్కెట్ ధరను నిర్ణయించి దానిని వారినుంచి వాయిదాల పద్ధతిలో వసూలు చేసేందుకు ఏర్పాట్లు జరిగాయని మంత్రి చెప్పారు.

తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసిద్ధం క్రింద అమ్మే లడ్డూల ధర తగ్గించే అవకాశం లేదని, వాటి నాణ్యతను పెంచే విషయంలో తగు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియ జేశారు.

భద్రాచలంలో శ్రీరామనవమికి 2 లక్షల మంది యాత్రికుల రాక

భద్రాచలం, మార్చి 26:

శ్రీరామనవమి సందర్భంగా నిన్న ఒక్కరోజు దాదాపు రెండు లక్షల మంది యాత్రికులు విచ్చేసి, శ్రీరామదర్శనం చేసికొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి నేడు రూపాయలవిలువ జేసే సాంప్రదాయకమైన "ముత్యాల తలంబ్రాలను అరిచారు.

సాలంకృతమైన అభయ గజరాజుపై వూరేగిస్తూ సీతారాముల విగ్రహాలను కళ్యాణ మంటపానికి తరలించి వచ్చారు. ముఖ్య మంత్రి, మరెందరో రాష్ట్ర మంత్రులు ఈ వూరేగింపులో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ మర్యాదలతో దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ చంద్రమౌళిరెడ్డి స్వాగతం పల్కారు.

రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు యుడ్లపాటి వెంకట్రావు, టి. హయగ్రీవాచారి, జి. గంగారెడ్డి, పరకాల శేషావతారం, అగిశం నిర్వప్ప, శాసనసభ స్పీకర్ శ్రీ దివికొండయ్య చౌదరి, దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ ముత్తవూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఈ కల్యాణోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు.

అగ్ని ప్రమాదం: బాలికకు గాయాలు

ఖమ్మం, మార్చి 26 :

నిన్న మధిర తాలూకాలో చిలుకూరు గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి పదేళ్ళ బాలికకు బాగావళ్ళుకాలింది. ఆస్తి నష్టం రు. 50 వేలు ఉంటుందని అంచనా. బాలికను ఖమ్మం సివిల్ ఆస్పత్రిలోచేర్చారు.

శర్మకు ఆంధ్రపత్రిక సిబ్బంది శ్రద్ధాంజలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26 :

ఆంధ్రపత్రిక ప్రధాన విలేకరి శ్రీ పి. వి. ఆర్. శర్మ మరణానికి హైదరాబాదు ఆంధ్రపత్రిక సిబ్బంది నేటి సంతాపకాలం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.

రాజకీయ వార్తల సేకరణలో శ్రీ శర్మ రాజకీయ నాయకులను మించిన చతురులని జోపలరు అర్పించారు.

ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీశివ శంకర రాధాకృష్ణ అధ్యక్షత వహించి శ్రీశర్మకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులు శ్రీ సి. వి. రాజగోపాలరావు శర్మగారు యువ కులకు పత్రికా రచనలో ప్రోత్సాహం ఇచ్చే వారనీ, అధికార, ప్రతిపక్షాల వారి కందరికీ మిత్రుడుగా వ్యవహరించేవారనీ, పత్రికా రచనలో ఆయన నుంచి మరెందరు వారు నేర్చుకోవలసినవి ఎన్నో ఉన్నాయనీ అన్నారు.

ఆఫీసు ఉద్యోగి శ్రీ కె. వెంకటరంగం రాజకీయాలలో శర్మగారికి పేరు ప్రఖ్యాతులు రావడానికి ఆంధ్రపత్రికే కారణమన్నారు.

ఆఫీసు ఇన్‌చార్జి శ్రీ బి. నరసింహారావు మాట్లాడుతూ శ్రీ శర్మను విశిష్ట వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన మరణం తీరని లోటన్నారు

హైదరాబాదు, మార్చి 26:

ఈ నెల 28 న రాష్ట్ర శాసనసభనుండి జరిగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ పి. బాబుల్‌రెడ్డికి లోక్‌దళ్ మద్దతు ఇవ్వగలదని ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ గోతు లచ్చన్న వెల్లడించారు.

రామగుండం థర్మల్ కేంద్రంలో విద్యుదుత్పత్తి ప్రారంభం ఆలస్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 26:

రామగుండం సూపర్ థర్మల్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమం ఆలస్యం కావచ్చని కేంద్ర ఇంధనశాఖామంత్రి శ్రీ ఘనీఖాన్ చౌదరి లోక్‌సభలో చెప్పారు.

సూపర్ థర్మల్ కేంద్రానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానము, నైపుణ్యము మన దేశానికి కొత్త గనుక పాకరీ ప్రమాణాలను జాగ్రత్తగా రూపొందించడం అవసరమని, అందువేత ఈ పాకరీలో ఉత్పత్తిని ప్రారంభించడం 1984—85 తరువాత సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఈ సూపర్ థర్మల్ కర్మాగారంలో మూడు యూనిట్లు వుంటాయని, ఒక్కొక్కటి 200 మెగావాట్ల స్తోమత కలవని, కర్మాగారం పరికరాలకు కంట్రాక్టు పని పొందిన నెదే సంజారు చేయడం జరిగిందని శ్రీ ఘనీఖాన్ చౌదరి ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ కర్మాగారంలోని మూడుయూనిట్లు 1983—84, 1984—85 లలో పని చేయడం ప్రారంభిస్తాయన్నారు. 1100 మెగావాట్ల స్తోమతగల రామగుండం సూపర్ థర్మల్ కేంద్రానికి ప్రభుత్వపరంగా తన ఆమోదాన్ని 1978 ఏప్రిల్‌లోనే తెలియజేసిందన్నారు.

ఈ కేంద్రానికి కావలసిన స్థలంలోనికి పెద్ద భాగం ఈమధ్యనే సేకరించడం జరిగిందనీ, తక్కిన భూమిని కూడా తీసుకోవడం జరుగుతోందనీ, కర్మాగారానికి ప్రాతిపదికవసతులు కల్పనా కార్యక్రమం కూడా జరుగుతోందనీ, స్థలాన్ని అభివృద్ధి పరచడం జరుగుతోందని మంత్రి చెప్పారు.

విశాఖలో టి. వి. రిలే కేంద్రం

విశాఖపట్నంలో టి. వి. రిలే కేంద్రాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వము దృష్టిలో వుంచుకుంటుందని సమాచారశాఖా మంత్రి శ్రీ సాదే శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. ఆనందరాయుడుకు హామీ యిచ్చారు.

కమ్యూనికేషన్‌లశాఖతో సహకరించి మైక్రోవేవ్ లింక్‌ను ఉపయోగించుకొని దేశంలని వివిధ చోట్ల టి. వి. రిలేకేంద్రాలను ఏర్పాటుచేసే పథకాన్ని ప్రభుత్వము రూపొందిస్తోందని, ఈ పథకం క్రింద విశాఖలో టి. వి. రిలే కేంద్రం ఏర్పాటు సాధ్యమవుతుందేమో చూస్తామని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రపు గనుల త్రవ్వకానికి సమగ్రమైన ఒక పథకం రూపొందించబడిందని గనుల శాఖామంత్రి శ్రీ ప్రసన్న ముఖర్జీ రాజ్యసభలో శ్రీ బి. సత్యనారాయణ రెడ్డికి చెప్పారు.

వజ్రకరూరు ప్రాంతంలో ఆరుచోట్ల కింబర్‌లైట్ పైప్‌లు వున్నాయనీ, వీటిలో మూడుచోట్ల వజ్రాలున్నట్లు కనుగొనడం జరిగిందని ఆయన చెప్పారు.

అసెంబ్లీల రద్దుకు రాజ్యసభ ఆమోదం లభించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 26:

కాంగ్రెస్ (యు) కి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు శ్రీమతి దామోదర విగ్రహన్, శ్రీ యిక్బాల్ అలీఖాన్ కాంగ్రెస్ (ఐ) లో చేరారు. దీనితో రాజ్యసభలోని 234 మంది సభ్యుల కాంగ్రెస్ (ఐ) బలం 95 కి పెరిగింది.

ఆంధ్రుడు సభ్యులుగల మిత్రపక్షం డి. యు. కె., ముస్లింలీగ్ గాక, 11 మంది ఇండిపెండెంట్ల కూడా ఎక్కువ మంది అవసరమైనవుడు ప్రభుత్వాన్ని సమర్థించగలరని కాంగ్రెస్ (ఐ) భావిస్తున్నది.

తొమ్మిది రాష్ట్ర అసెంబ్లీలను రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వులకు ఇపుడు రాజ్యసభ ఆమోదం లభించగలదని కాంగ్రెస్ (ఐ) ధీమాతో ఉన్నది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన తీర్మానంపై చర్చ జరుగుతున్నది. గురువారం నాడు రాజ్యసభ ఈ తీర్మానాన్ని చేపడుతుంది. రాజ్యసభపైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి వున్నది.

ఇటీవలివరకూ రాజ్యసభలో కాంగ్రెస్ (ఐ) బలం చాలా తక్కువగా వున్నది. రాష్ట్రపతి ఉత్తర్వులకు ఆమోదం పొందడానికి 117 మంది సభ్యుల మద్దతు అవసరం. రాజ్యసభలో ప్రస్తుత బలాబలాలు ఇలావున్నాయి కాంగ్రెస్ (ఐ) 95, జనతా 40, కాంగ్రెస్ (యు) 24, లోక్‌దళ్ 18, సి. పి. ఐ. 9, వామపక్షాలు 8, డి. యం. కె. 6, అన్నా డి. యం. కె. 6, ముస్లింలీగ్ 2, పి. డబ్ల్యు. పి. కేరళ కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్. పి. ఐ. ఆర్. యస్. పి., అకాలీదల్, సోషలిస్ట్ ప

టెలిఫోన్ల జాగ్రత్త

టెలిఫోనులో యితరుల సంభాషణలను వినడం చట్టరీత్యా నేరం. కాని ఎంతోమంది యితరుల రహస్యాలను తెలుసుకొనవలెనే కుతూహలంతో సంగీ చేస్తుంటారు. ముఖ్యంగా గూడచారి సంస్థలలోనూ అవుత్య కార్యాలయాలలోనూ యిందికు వగా జరుగుతుంటుంది. దీనిని నిరోధించడానికి పత్రికా ఇర్మనీలో పెంట్రోర్త రకం టెలిఫోను పెటను కనుగొన్నారు. ఈ టెలిఫోను పూర్తిగా వెలంగే చేయుబడి వుంటుంది. ప్రతా లు వుండవు. టేపింగ్ పరికరాలను యిందులో అమర్చడం సాధ్యం కాదు. నూనూనూల టెలిఫోన్ల వలే చుట్ట ప్రక్క లా అయిన్కంత శేత్రాన్ని ఏర్పరచవు. దీనిని సూపర్‌సేవ్ టెలిఫోనులని పిలుస్తున్నారు.

కార్మిక సంఘాలు అధికమైతే అనైక్యతకు ఆస్కారం: ఓబుల రెడ్డి

కడప, మార్చి 26

భారత జాతీయ కార్మిక కౌన్సిల్ కడప జిల్లా విభాగం కార్యాలయాన్ని స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీ కందుల ఓబులరెడ్డి 16 వ తేదీన ప్రారంభోత్సవం గావిస్తూ అన్ని రంగాలలో, పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల కందరికి ఒకేరకమైన సంఘం వుండడం శ్రేయస్కరమని, అలాంటిసంఘం యెంతో అవసరమని, అనిఘంగా కాకుండ వలు సంఘాలు స్థాపించుకొంటే అనైక్యతకు దారి తీయడమే కాకుండా సంఘటిత శక్తిని కోల్పోయే ప్రమాదం కలదనీ, కార్మికుల కోరికలు తీరకొనుటకు సమాచిత పద్ధతులు అవలంభిస్తే అటువారి కోరికలు తీరుటకు తాము చేసుకోడలోమని, పక్రమైన పంథాలో వారి ఉద్యమాన్ని నడిపించుకోవలసి నక్రమార్గంలో ప్రయత్నాలు పనిచేయుటకు కార్మిక వర్గానికి శాంతి భద్రతలు కీలకం, తదనుగుణంగా అటు ఉత్పత్తి కారకులైన యాజమాన్యమూ కార్మికులు తలంచినమేరకు వారి కోర్కెలు సాధ్యమయినటి నమ్మి ధ్యేయంగా పనిచేయాలనీ, యే సంఘంలోని అవాయిక ప్రజానీకానికి నష్టం వాటిల్లదనేగాక, వారి సానుభూతి సహకారములు కోల్పోయే ప్రమాదం ఏర్పడి ప్రత్యర్థులకు కీలకం కాగలదని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

ప్రత్యర్థులుగా కడప జిల్లాలో భారత జాతీయ కార్మికసంఘం కాంగ్రెస్ విభాగం గెల్చి పటిష్ట వంతంగా చేయుటకు కృషి సలిపి శ్రీ షేక్ హుసేన్‌ను, జిల్లా విభాగ అధ్యక్షులుగా ఆంధ్ర అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి నియమించడం చాలా హర్షదాయకమైన విషయం అని శ్రీ ఓబుల రెడ్డి అన్నారు.

ఈ సందర్భంలో కడపజిల్లా కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షులు శ్రీ పి. సాంబశివయ ప్రసంగిస్తూ, కార్మికులు యాజమాన్యమూ మధ్య అగాధం ఏర్పడకుండా వుండుటకు పరస్పర అవగాహనం, శాంతియుత విధానాలు పాటించడం చాలా అవసరమని, నిష్పాక్షపాతంతో కార్మికుల జీవన కోరికలను పరిష్కరించడం యాజమాన్యం యొక్క ధర్మం కాగా, కార్మికులు యాజమాన్యం యిబ్బందులు గమనించి తదనుగుణంగా వారికోర్కెలు నెరవేరుకొనుటకు పూనుకొనడం ధర్మసమ్మతంగా వుంటుందన్నారు.

కడపజిల్లా కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షులు శ్రీ యస్. నబీసాహెబ్ గారు మాట్లాడుతూ కార్మికులు, పోలీసు సహకరించుకుంటేనే సమాజ శ్రేయస్సు సాధ్యమని, పోలీసు సహకరించుకుంటేనే కార్మికులకు విజ్ఞప్తులు అందచేశారు.

తరువాత కార్మికులకు సంఘటితంగా నాయకత్వం వహించుటకు ఇంతకుముందే హైకోర్టు వద్ద ధరణా జరుపుతున్నారు.

మాట్లాడితే దేశంలో పక్షపాతం అవలంబించి, దేశం యొక్క జాతి యొక్క ప్రగతి కుంటుపడుతుందని, ఈ ఎన్నికల కార్మికులు గమనించి ఉత్తమ నిరోధక నాలకు వస్తే మేలని కోరారు.

కడపజిల్లా కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ శ్వరరెడ్డి ప్రసంగిస్తూ వ్యక్తి చేందే దేశానికి కార్మికశక్తి అవసరమని, ఈ కార్మికశక్తి రాజకీయ యేయితర ప్రలోభాలకు లొంగరాదని చెప్పారు.

శ్రీ షేక్ హుసేన్ ప్రసంగిస్తూ పరిశ్రమల చేపట్టిన యాజమాన్యం అదృష్టవంతులు దేశ, జాతి, సమాజ ప్రగతిని కాంక్షిస్తూ ఉత్తమ కుంటుపడకుండా కార్మిక లోకం సరియైన మార్గంలో నడిపించుకుంటే ముఖంగా పనిచేస్తారు.

తర్వాత కడప జిల్లా ఐ. యన్. టి. యు. సి. విభాగం కార్యవర్గ సభ్యులు టి. రంగారావు వందన సమర్పణ చేశారు.

మధ్యప్రదేశ్ లో మళ్లీ ఘర్షణకు లాయర్లు, పోలీసులు ఆయత్తం

గ్వాలియర్, మార్చి 26:

మధ్యప్రదేశ్‌లో నాయవాదులు, పోలీసుల మధ్య విడత ఘర్షణదేందుకుసిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవల హైకోర్టు వద్ద వీరు ఘర్షణపడ సంగతి పాఠకులకు విదితమే. ఇప్పుడు పరిస్థితి అదుపులోనే ఉందని అధికారులుచెప్తున్నారు.

వారం రోజులలో తాత్కాలికంగా ఉద్యోగం నుంచి తొలగించిన పోలీసు ఇన్‌స్పెక్టరును తిరిగి ఉద్యోగంలోనే తీసుకుని, హైకోర్టు వద్ద జరిగిన సంఘర్షణలో పాల్గొన్నముగ్గురు నాయవాదులను అరెస్టు చేయడంతో ఆందోళన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు ఎస్. జి. వో. ల సంఘం హెచ్చరించింది. ఇది ఇలా ఉండగా పోలీసు సహకరించుకోవడంలేదు, ఆదనపు సహకరించుకోవడంలేదు అనే ఆరోపణ ఆధారంగా డివిజనల్ పోలీసు సూపరింటెండెంటును సస్పెండు చేసేదాకా కదలనని బహిష్కరిస్తామని హైకోర్టు నాయవాదుల సంఘం ప్రకటించింది.

బిహార్, ఢిల్లీ పోలీసు సంఘాల కార్యవర్గాల ప్రతినిధులు వచ్చి ఇదే రోజు హైకోర్టు నాయకులతోనూ బదిలీ చేయాలని కోరుతూ జిల్లా మేజిస్ట్రేటుకు, పోలీసు సహకరించుకోవడంలేదు విజ్ఞప్తులు అందచేశారు.

కుటుంబసమేతంగా చూడతగ్గ ఉత్తమ కథాప్రధాన చిత్రం!

శ్రీకుమారస్వామి ఫిలింస్

మహాలక్ష్మి

అత్యుత్తమ కలర్

6 నవరాత్రం

నిర్మాత: జ్యోతి కుమారస్వామి

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాజాచంద్ర

సంగీతం: పుష్పదంత

లక్ష్మీనిత్య శ్రీలక్ష్మీచిత్ర

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by Nageswara Rao at the AndhraPatrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor : S. RadhaKrishna, Phones : 36992, 35867

రేపు విడుదల!

ఈ బస్తీ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	....	అలంకార్ థియేటర్
విజయవాడ	....	వెంకటేశ్వర ఎ.సి థియేటర్
గుంటూరు	....	శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	....	నరి హార మహల్
విశాఖపట్నం	....	రాజేశ్వరి కళామందిర్
విశాఖపట్నం	....	థియేటర్ శ్రీకన్య
రాజమండ్రి	....	జయశ్రీ టాకీస్
రాజమండ్రి	....	కృష్ణా పిక్చర్ ప్యాలెస
కాకినాడ	....	విజయ్ టాకీస్
కాకినాడ	....	దేవి థియేటర్
నెల్లూరు	....	రాధా థియేటర్
విజయనగరం	....	యస్. సి. యస్. థియేటర్
విజయనగరం	....	రాజ్యలక్ష్మి థియేటర్
ఏలూరు	....	శ్రీ గోపాలకృష్ణా టాకీస్
ఏలూరు	....	వేదరాజ్ టాకీస్
భీమవరం	....	శ్రీ వెంకటరామా టాకీస్
తెనాలి	....	అలంకార్ టాకీస్
తెనాలి	....	రాజ్యం పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	....	రాధికా థియేటర్
ఒంగోలు	....	శ్రీ బాలకృష్ణ సూపర్ డీలక్స్
శ్రీకాకుళం	....	శ్రీ శ్రీనివాస మహల్
అనకాపల్లి	....	శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్
అమలాపురం	....	శ్రీ వెంకటేశ్వర డీలక్స్
తణుకు	....	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం	....	రామ్‌తులసి థియేటర్
అనంతపూర్	....	శ్రీ రఘువీర టాకీస్
కర్నూలు	....	విక్టరీ టాకీస్
కర్నూలు	....	రవి పిక్చర్ ప్యాలెస్
కడప	....	అప్సర పిక్చర్ ప్యాలెస్
తిరుపతి	....	ప్రభాత్ టాకీస్
తిరుపతి	....	?
బళ్ళారి	....	సంతోష్ థియేటర్
బళ్ళారి	....	సంగం థియేటర్
చిత్తూరు	....	శ్రీ గురునాథ టాకీస్

★ ★ ★

హైదరాబాద్	....	సంధ్య ఎ.సి.
హైదరాబాద్	....	శ్యామ్ ఏ/సి
హైదరాబాద్ (లాలాపేట)	....	రామ్
సికిందరాబాద్	....	ప్రశాంత్

★ ★ ★

వరంగల్	....	కృష్ణ కళామందిర్
నిజామాబాద్	....	రమేష్ టాకీస్
ఖమ్మంమెట్	....	రాఘవ మహల్
కరీంనగర్	....	బాలకృష్ణ
మిర్యాలగూడ	....	వెంకటేశ్వర
మిర్యాలగూడ	....	శకుంతల

సురేష్ ప్రొడక్షన్స్

కిష్కింధ

నిర్మాత: రామానాయుడు

దర్శకత్వం: సుహాసిని

సంగీతం: రాజన్-నాగేంద్ర

nvkr

విజయనిర్మల సంచలనాత్మక నవలా చిత్రం!

ఏప్రిల్ 4 విడుదల!

ఉదయం ఆటతో

సంఘం చెక్కిన శిల్పాలు

నిర్మాత: విజయనిర్మల

దర్శకత్వం: యస్. రామమోహన్

సంగీతం: యస్. రమణరెడ్డి

కథ: యస్. రఘునాథ్

సమర్పణ: యస్. ఆనంద్

వర్మ

nvkr